# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :156 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 17-08-2024 | పేజీలు:4 వెల: 2.00


## తుపాకీతో కాల్చి చంపేస్తా.. దళిత మహిళకు బషీరాబాద్ ఎస్ఐ బెదిరింపులు

వికారాబాద్ : వికారాబాద్ జిల్లా పరిధిలోని బషీరాబాద్‌లో షాద్‌నగర్ తరహా ఉదంతం చోటు చేసుకుంది. విచారణ పేరుతో దళిత మహిళకు బషీరాబాద్ ఎస్ఐ రమేశ్ కుమార్ చిత్రహింసలు పెడుతున్నాడు. కుమారుడి ఆచూకీ చెప్పకపోతే తుపాకీతో కాల్చి చంపేస్తా అంటూ ద'ళిత మ'హిళ'ను ఎస్ఐ బెదిరింపుల'కు గురి చేస్తున్నాడు.ప్రేమించిన అమ్మాయితో కొడుకు వెళ్లిపోగా, అతని తల్లి కళావతిని మూడు నెలలుగా ఎస్ఐ రమేశ్ కుమార్ చిత్రహింసలు పెడుతున్నాడు. విచారణ పేరుతో పోలీస్ స్టేషన్‌కు పిలిచి కాళ్లు, చేతులు వాచేలా ఎస్ఐ రమేశ్ కుమార్ లాఠీతో కొట్టారని దళిత మహిళ కళావతి ఆరోపించింది. ఈ క్రమంలో ఎస్ఐపై చర్యలు, దళిత సంఘాల ఆందోళనకు దిగాయి.వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవల్గా గ్రామానికి చెందిన లోహడ నరేష్(17), కాశీంపూర్ గ్రామానికి చెందిన బాలిక(16) ప్రేమించుకొని 3 నెలల క్రితం ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. అయితే బాలికను నరేష్ కిడ్నాప్ చేశాడని బాలిక కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియూతో రేవంత్ భేటి



ఢిల్లీ: ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లతో పాటు అన్ని రంగాల్లో విస్తరించే సత్తా హైదరాబాద్ నగరానికి ఉందని అంతర్జాతీయ దిగ్గజ పారిశ్రామిక సంస్థ ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ అన్నారు. త్వరలోనే తన బృందంతో కలిసి హైదరాబాద్ నగరాన్ని సందర్శిస్తానని ఆయన తెలిపారు. ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ నేతృత్వంలోని ఫాక్స్ కాన్ ప్రతినిధి బృందం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన అధికారిక నివాసంలో శుక్రవారం ఉదయం సమావేశమైంది.హైదరాబాద్ నగరానికి ఉన్న చరిత్ర.. పారిశ్రామిక సంస్థల విస్తరణకు ఉన్న అనుకూలత, అద్భుతమైన వాతావరణ పరిస్థితులను రేవంత్ ఫాక్స్ కాన్ బృందానికి వివరించారు. 430 ఏళ్ల కింద పునాది రాయి పడిన హైదరాబాద్ కాలక్రమంలో మూడు నగరాలుగా అభివృద్ధి చెందిన తీరును తెలియజేశారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక అభివృద్ధిలో వైరుధ్యాలు లేకపోవడంతోనే హైదరాబాద్ వేగంగా పురోగతి చెందుతోందన్నారు.. ఆ అభివృద్ధిని మరింతగా పరుగులు పెట్టించేందుకే తాము ప్రస్తుత ప్రపంచ అవసరాలకు తగినట్లు ఫ్యూచర్ సిటీ పేరుతో నాలుగో నగరానికి (ఫోర్త్ సిటీ) రూపకల్పన చేస్తున్నామని వివరించారు. ఫోర్త్ సిటీలో విద్యా, వైద్యం, క్రీడా, ఎలక్ట్రానిక్స్-ఎలక్ట్రికల్, స్కిల్ డెవలప్‌మెంట్ ఇలా బహుముఖంగా అభివృద్ధి చేయనున్నామని చెప్పారు.ప్రస్తుత ప్రపంచానికి అవసరమైన స్కిల్స్‌ను యువతకు అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నామన్నారు. నవ తరం పరిశ్రమల అవసరాలు, వాటికి అవసరమైన నైపుణ్యాలు, భవిష్యత్తులో ఆయా పరిశ్రమల అవసరాలు తీర్చే మానవ వనరులను అందించేందుకు అవసరమైన సిలబస్ రూపకల్పనలో ప్రముఖ పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీకి ఆనంద్ మహేంద్రను ఛైర్మన్‌గా, మరో పారిశ్రామిక వేత్త శ్రీనివాస రాజును వైస్ ఛైర్మన్‌గా నియమించామని తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్), రీజినల్ రింగురోడ్డు (ఆర్ఆర్ఆర్)తో పాటు హైదరాబాద్‌కు ఉన్న అన్ని అనుకూలతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి వివరించారు. ఫోర్త్ సిటీలో ఫాక్స్ కాన్ సంస్థ పరిశ్రమలు పెట్టేందుకు అవసరమైన అన్ని అనుమతులు ఇవ్వడంతో పాటు అవసరమైన మద్దతు అందజేస్తామని ముఖ్యమంత్రి ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూకి హామీ ఇచ్చారు. ఫోర్త్ సిటీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

### అన్ని సదుపాయాలు కల్పిస్తాం..

పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తమ బృందం అమెరికా, దక్షిణ కొరియాలో పర్యటించి దిగ్గజ పారిశ్రామిక సంస్థలతో జరిపిన చర్చలు, చేసుకున్న ఒప్పందాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఛైర్మన్ యాంగ్ లియూకి వివరించారు.

### మీ విజన్ అద్భుతం యాంగ్ లియూ..

ఫోర్త్ సిటీ రూపకల్పనలో ముఖ్యమంత్రి దార్శనికత, పారిశ్రామిక అనుకూల విధానాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ అన్నారు. ఫోర్త్ సిటీతో పాటు పారిశ్రామిక అనుకూల విధానాల్లో మీ విజన్ అద్భుతంగా ఉందంటూ యాంగ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. తాను సాధ్యమైనంత త్వరలోనే హైదరాబాద్ ను సందర్శిస్తానని తెలిపారు. అంతకుముందే తమ చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్ , సంస్థ భారత దేశ ప్రతినిధి వీ లీ నేతృత్వంలోని బృందం హైదరాబాద్ వస్తుందని ఆయన చెప్పారు.ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్) జయేష్ రంజన్, ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ అండ్ ఎక్సటర్నల్ ఎంగేజ్‌మెంట్), ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్ అండ్ ఎనర్జీ స్టోరేజ్ డాక్టర్ ఎస్కే శర్మ, ఫాక్స్ కాన్ నుంచి సంస్థ ఎస్బీజీ ప్రెసిడెంట్ బాబ్ చెన్ , సీబీజీ జీఎం జొ వూ , చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్ , సీఎస్‌బీజీ డిప్యూటీ జీఎం సూ, షో కూ , సీ-గ్రూప్ మేనేజర్ సైమన్ సంగ్ , సంస్థ భారత దేశ ప్రతినిధి వీ లీ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో హరీశ్ పై ప్లెక్సీల కలకలం..

సికింద్రాబాద్: పంట రుణాలు మాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చడంతో హరీశ్ రావు రాజీనామా చేయాలని సికింద్రాబాద్?లో ఫ్లెక్సీలు వెలిశాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై ఫ్లెక్సీలు కలకలం రేపుతున్నాయి. రాత్రికి రాత్రే మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అభిమానుల పేరిట ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన కొందరు హరీశ్ రావు రాజీనామాకు డిమాండ్ చేశారు.'దమ్ముంటే రాజీనామా చెయ్.. రుణ మాఫీ అయిపోయే.. నీ రాజీనామా ఏడబోయే.. అగ్గిపెట్ట హరీశ్ రావు' అని రాసి ఉన్న ఫ్లెక్సీలను సికింద్రాబాద్, ప్యాట్నీ, ప్యారడైజ్, రసూల్ పుర, బేగంపేట్, పంజాగుట్ట సహా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఆగష్టు 15 వరకు రాష్ట్రంలోని రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేసి చూపిస్తే తాను రాజీనామాకు సిద్ధం అని బీఆర్ఎస్ నేత హరీష్ రావు గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే.ఈ సవాల్?ను గుర్తుచేస్తూ సీఎం రేవంత్ రెడ్డి కూడా ఖమ్మం జిల్లా వైరా సభలో చీము నెత్తురు, సిగ్గు



శరం ఉంటే హరీశ్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు. రాజీనామా చేస్తే సిద్దిపేటకు పట్టిన పీడ విరగడ అవుతుందని ధ్వజమెత్తారు. ఒకవేళ రాజీనామా చెయ్యకపోతే అమరుల స్థూపం దగ్గర హరీష్ ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని రేవంత్ డిమాండ్ చేశారు.

# రెడ్ అలెర్ట్..!.. నగరాన్ని జల్లెడ పట్టిన విశాఖ పోలీసులు



విశాఖ : పలువురు అనుమానితులు నగరంలోకి వచ్చినట్లు ఇంటెలిజెన్స్ సమాచారంతో శుక్రవారం తెల్లవారుజాము నుంచి పోలీస్ కమిషనరేట్ పరిది లో గల అన్ని లాడ్జీలు, హొటల్స్ లలో 100 పోలీస్ టీములతో ఆకస్మిక దాడులు చేపట్టారు. ఈ దాడులు తెల్లవారుజామున 5 గంటల నుండి ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఇందులో పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అలాగే గంజాయి, కార్లు, బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు ఇంటెలిజెన్స్ హెచ్చరికతో విశాఖ పోలీసులు అలెర్ట్ అయ్యారు! మొన్న వెస్ట్ బెంగాల్ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ ముగ్గురు నగరంలోని రామనగర్ బాయ్స్ హాస్టల్ లోకి మారనాయుధాలతో ప్రవేశించినట్లు సమాచారం రావడంతో ఆక్టోపస్ బలగాలతో గాలింపు చర్యలు చేపట్టారు.అయితే ఆ గ్యాంగ్ తప్పించుకున్నట్లు తెలుస్తుంది. నేడు అలాంటి సమాచారం రావడంతో లాడ్జి, హొటల్స్ లపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇదిలా ఉండగా తాజా ఇంటెలిజెన్స్ సమాచారంతో శుక్రవారం తెల్లవారుజామున లాడ్జీలపై విస్తృత తనిఖీలు చేపట్టారు. సీపీ శంఖబ్రత బాగ్చీ అదేశాలతో జాయింట్ సీపీ పకిరప్ప ఆధ్వర్యంలో 100 స్పెషల్ టీమ్స్ తో ఈ తనిఖీలు నిర్వహించారు. అనుమానితులు ఉన్నారనే సమాచారంతో ఏకకాలంలో నగరంలోని అన్ని లాడ్జీలు హొటల్స్ లో అణువణువునా తనిఖీలు చేశారు. పోలీస్ దాడుల్లో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఇంటలిజెన్స్ సమాచారం మేరకు ఇతర రాష్ట్రాల నుండి కొందరు గంజాయి స్మగ్లర్లు నగరంలోకి చొరబడినట్లు తెలుస్తోంది.ఈ మేరకు పోలీసులు క్షుణ్ణంగా లాడ్జీల రికార్డులు పరిశీలన చేశారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నుండి వచ్చిన వారిపై కూడా అరా తీస్తున్నారు. సిటీ పరిధిలో ఉన్న లాడ్జీల్లో గంజాయి ప్రత్యేక్షం కావడంతో పోలీసులు అవాక్కయ్యారు. ప్రస్తుతం లాడ్జీలు గంజాయి బ్రోకర్లకు అడ్డగా మారింది! సీపీ శంఖబ్రత బాగ్చీ వ్యూహాలతో నగరంలో మార్పులు చోటు చేసుకుం టున్నాయి. జాయింట్ సీపీ పకిరప్ప పర్యవేక్షణలో భారీగా లాడ్జీలపై పోలీసులు మోహరింపు చేపట్టారు. ఈ క్రమంలోనే కార్లు, బైక్స్, గంజాయి స్వాధీనం చేసుకుని, అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.

### నిఘా నీడలో నగరం..

విశాఖ పోలీసులు నగరాన్ని జల్లెడ పడుతున్నారు. అనుమానితులను ఎవరినీ వదలడం లేదు. ఇంటలిజెన్స్ సమాచారం మేరకు ఎక్కడకక్కడ విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. విశాఖ నగరంలోని లాడ్జీలు, హొటల్స్ లలో పకడ్బందీగా 100 ప్రత్యేక పోలీస్ టీమ్ లతో వరుస దాడులు కొనసాగించారు. వివిధ పనుల నిమిత్తం అలాగే ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి నగరానికి వచ్చిన వారిలో కొందరు అసాంఘీక శక్తులున్నారని సమాచారం ఉండటంతో నగర పోలీస్ కమిషనర్ ఇప్పటికే వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ అన్ని ప్రాంతాల్లో పోలీసు నిఘాను పెంచారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పోలీసు మఫ్టీలో డేగ కన్నుతో అసాంఘీక శక్తులపై నిఘా ఉంచారు.

# ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారానికి నిరసనగా.. రేపు 24 గంటలపాటు వైద్య సేవలు నిలిపివేత

హైదరాబాద్,పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతాలో (కోల్‌కతా) గల ఆర్‌జీ కార్ వైద్యశాలలో (RG కార్ మెడికల్ కాలేజీ) 31 ఏళ్ల జూనియర్ వైద్యురాలు అత్యాచారం, హత్య ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. దేశంలోని అన్ని నగరాల్లో వైద్యులు నిరసన తెలుపుతున్నారు. విధులను బహిష్కరించిన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు.ఇందులో భాగంగా ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారానికి నిరసనగా రేపు దేశవ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ప్రకటించింది. 17వ తేదీ శనివారం ఉదయం 6 గంటల నుంచి 18వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటూ వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు (24 గంటల సమ్మె) ప్రదర్శన. అయితే అత్యవసర వైద్య సేవలకు మినహాయింపు ఉంటుంది. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి ప్రకటన విడుదల చేసింది.

### స్తంభించిన వైద్య సేవలు..

జూనియర్ డాక్టర్ హత్యాచారం కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయి. గత ఏడు రోజుల నుంచి ఆరోగ్య సేవలు స్తంభించగా, తమ సహచర విద్యార్థికి న్యాయం చేయాలంటూ జూనియర్ డాక్టర్లు ఆందోళన చేస్తున్నారు. చాలా ప్రభుత్వ దవాఖానలలో ఇప్పటికే ఔట్ పేషంట్, అత్యవసర సేవలు నిలిచిపోవడంతో సేవలు అందక రోగులు అల్లాడుతున్నారు. కాగా, దవాఖానను గురువారం సందర్శించిన గవర్నర్ బోస్ ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్‌లతో మాట్లాడారు.

### ఆర్‌జీ దవాఖానలో అర్ధరాత్రి దుండగుల విధ్వంసం

మరోవైపు జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటనపై అర్ధరాత్రి పశ్చిమబెంగాల్ అట్టడింది. 'స్వాతంత్ర్యం వచ్చిన అర్ధరాత్రి మహిళల స్వాతంత్ర్యం కోసం' అంటూ నిర్వహించిన ఆందోళన హింసాత్మకంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల మహిళలు అర్ధరాత్రి నిరసన వ్యక్తం చేశారు. దాదాపు 40 మంది



గుంపు గురువారం అర్ధరాత్రి ఆర్‌జీ కార్ హాస్పిటల్‌లోకి చొరబడి విధ్వంసం సృష్టించారు.దవాఖాన ప్రాంగణంలోకి చేరుకున్న ఆందోళనకారులు ఎమర్జెన్సీ విభాగాన్ని, నర్సింగ్ స్టేషన్, మందుల స్టోర్, సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. అక్కడ విధి నిర్వహణలో ఉన్న పోలీసులపైకి రాళ్లు రువ్వారు. ఆందోళనకారులను అదుపుచేయడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. విధుల్లో ఉన్న వారికి రక్షణ కల్పించాలంటూ నర్సులు ఆందోళన చేశారు. తాము చేస్తున్న ఆందోళనను నైతికంగా దెబ్బతీయడానికేనని, అయితే న్యాయం కోసం తమ ఆందోళన కొనసాగుతుందని వైద్యులు స్పష్టం చేశారు.

### రాష్ట్రంలో అశాంతిని సృష్టించడానికే : మమత

రాష్ట్రంలో అశాంతిని సృష్టించడానికి సీపీఐ(ఎం), బీజేపీ ఈ విధ్వంసానికి కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. తాను ఈ విషయంలో విద్యార్థులు, ఆందోళన చేస్తున్న డాక్టర్లను తప్పుబట్టడం లేదని అన్నారు. ఆర్‌జీ కార్ దవాఖానలో విధ్వంసం సృష్టించింది బయటివారేనని ఆమె అన్నారు. బాధిత మహిళా డాక్టర్‌కు న్యాయం జరగాలంటూ శుక్రవారం తాను వీధుల్లోకి రానున్నట్టు ఆమె వెల్లడించారు.

# పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లు..



విజయనగరం, పేదలకు, కార్మికులకు, విద్యార్థులకు అన్న క్యాంటీన్ల వల్ల ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఇ., సెర్ప్, ఎన్నారై వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రోజువారీ పనులు చేసుకొనే కార్మికులు, విద్యార్థులు, నిరుపేదలు ఈ క్యాంటీన్లలో తక్కువ ఖర్చుతో కేవలం రూ.5లకే రుచికరమైన భోజనం, టిఫిన్ పొందే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. అన్నక్యాంటీన్లను ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోందని, పేదల కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సమాజంలోని అన్ని వర్గాల వారు విరాళాల రూపంలో తమ వంతు సహకారం అందించాలన్నారు.నగరంలో ఆర్టీసీ కాంప్లెక్స్, మునిసిపల్ మార్కెట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రెండు అన్న క్యాంటీన్లను మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజుతో కలసి శుక్రవారం మంత్రి కొండపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అన్న క్యాంటీన్ లో టిఫిన్‌ను మంత్రి కొండపల్లి, అశోక్ గజపతిరాజు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌లతో కలసి పలువురికి వడ్డించారు. అనంతరం వారంతా అక్కడే టిఫిన్ చేశారు. అక్షయపాత్ర సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లో టిఫిన్ రుచికరంగా ఉందని పేర్కొన్నారు.అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూపేద ప్రజలకు ఇదో గొప్ప రోజని, ఈ క్యాంటీన్ల ద్వారా గతంలో వారికి ఎంతో మేలు జరిగిందన్నారు. అటువంటి క్యాంటీన్లను ఈరోజు మళ్లీ ప్రారంభించడం సంతోషంగా వుందన్నారు. బొబ్బిలిలోనూ మరో క్యాంటీన్ నేటి నుంచి ప్రారంభిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ వ్యవధిలోనే ఈ క్యాంటీన్ లు ఏర్పాటు చేయగలిగామని, అక్షయపాత్ర సంస్థ వీటి నిర్వహణకు ముందుకు రావడం సంతోషకరమని చెప్పారు. రాష్ట్రాన్నిఒక మంచి దశలోకి తీసుకువెళ్లేందుకు, మంచి భవిష్యత్తు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మరింత శక్తి లభించేలా ప్రజలు ప్రారంభించాలన్నారు. అన్న క్యాంటీన్లను స్వయం సమృద్ధం కావాలని ప్రభుత్వం భావిస్తోందని, అందుకే ప్రజల నుంచి విరాళాలు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు.

### నెల జీతం విరాళంగా ప్రకటించిన మంత్రి..

అన్న క్యాంటీన్ల నిర్వహణకు తన నెల జీతం విరాళంగా ఇస్తున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. తన నాన్నమ్మ స్మారకంగా ఈ విరాళాన్ని ఇస్తున్నట్టు చెప్పారు. ఇందుకు సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్ కు అందించనున్నట్టు పేర్కొన్నారు.అన్న క్యాంటీన్ల తరహాలో పేదలకు, విద్యార్థులు, అసహాయులకు అన్నంపెట్టే సంస్కృతి విజయనగరం జిల్లాలో ఏనాటి నుంచో వుందని మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. విద్యార్థులతో పాటు శ్రమజీవులందరికీ తక్కువ ధరకే భోజనం చేసే అవకాశం ఏర్పడుతోందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏర్పాటు చేసిన ఉక్కు వ్యవస్థను గత ప్రభుత్వం తుప్పు పట్టించిందని, ఆ తుప్పును తొలగించి మళ్లీ వ్యవస్థలను పటిష్ట పరిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. గత ప్రభుత్వంలో అన్నం పెట్టకపోవడమే కాకుండా అన్నం పెట్టే వారిపై కూడా కేసులు పెట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. అందరూ సహకరిస్తేనే అన్న క్యాంటీన్ల వ్యవస్థ భవిష్యత్తులో నిరాటంకంగా నడుస్తుందని కేంద్ర మాజీ మంత్రి చెప్పారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన రీతిలో విరాళాలను ఈ కార్యక్రమానికి అందించాలని కోరారు. అన్ని కార్యక్రమాల కంటే ఇందులో ప్రజా భాగస్వామ్యం విజయనగరంలో అధికంగా వుందని మనమంతా నిరూపించాలన్నారు.అన్న క్యాంటీన్ల ఏర్పాటు వల్ల నిరుపేదలు, కార్మికులు, విద్యార్థులు, ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారి సహాయకులకు ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు చెప్పారు. ఇదే తరహాలో గిరిజన ప్రాంతాల్లోనూ ప్రతి మండలంలో ఒకటి ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారని తెలిపారు.శాసనసభ్యురాలు అతిథి విజయలక్ష్మి గజపతి మాట్లాడుతూ.. పేదలకు, విద్యార్థులకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తుండటం సంతోషంగా వుందన్నారు. విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇప్పటివరకు రూ.6లక్షలు ప్రజల నుంచి విరాళాల రూపంలో అన్న క్యాంటీన్ల నిర్వహణకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎం.ఎం.నాయుడు, మునిసిపల్ ఇంజనీర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మునిసిపల్ కార్యాలయం వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, ఎమ్మెల్యే అతిధి గజపతి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# రూ.4 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

హైదరాబాద్:హైదరాబాద్ లో డ్రగ్స్ దందా చేస్తున్న రాజస్థానీ గ్యాంగును శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. గచ్చిబౌలిలో తనిఖీలు చేస్తుండగా డ్రగ్స్ తరలిస్తున్న స్మగ్లర్లు పట్టుబడ్డారని చెప్పారు. నిందితుల దగ్గర 620 గ్రాముల హెరాయిన్ దొరికిందని పేర్కొన్నారు. పట్టుబడ్డ హెరాయిన్ విలువ మార్కెట్లో రూ.4.34 కోట్లు ఉంటుందని వివరించారు. ఈమేరకు ఎస్‌వోటీ పోలీసులు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి సమూలంగా నిర్మూలించేందుకు టాస్క్ ఫోర్స్, ఎస్ వోటీ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ఎయిర్ పోర్టుల తో పాటు ప్రధాన కూడళ్లలోనూ సోదాలు చేస్తున్నారు. వాహనాలను, అనుమానితులను ఆపి తనిఖీ చేస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఎస్‌వోటీ



పోలీసులు గచ్చిబౌలిలోని టెలికాంనగర్‌లో నిర్వహించిన సోదాల్లో డ్రగ్ స్మగ్లర్లు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. రాజస్థాన్ నుంచి నగరానికి డ్రగ్స్ రవాణా

## సంపాదకీయం

**శనివారం 17-08-2024**

# వెనిజులలో మితవాదుల కుట్ర

గత నెలలో జరిగిన వెనిజుల ఎన్నికల్లో అక్రమాలు జరిగినట్లు ఐక్యరాజ్య సమితి ఎన్నికల నిపుణుల పేరుతో ఇచ్చిన నివేదికను మదురో సర్కార్ తిరస్కరించింది. అమెరికా కనుసన్నలలో తమ ప్రజాస్వామిక వ్యవస్థను దెబ్బ తీసేందుకు కుట్రగా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో చేర్చబడింది. తమ ఎన్నికల కమిషన్‌తో కుదుర్చుకున్న ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించినట్లు విమర్శించింది. ఐరాస బృందం పర్యటన సమయంలో నివేదిక ఎలా తయారు చేయాలి, దానిలో ఏం రాయాలో కూడా అమెరికా అధికారులతో నిరంతరం సంప్రదించినట్లు తెలిసింది. మదురో మీద పోటీ చేసి గెలిచినట్లు ప్రకటించుకున్న ఎడ్మండ్ గొంజాలెజ్ ను దేశ అధ్యక్షుడిగా గుర్తించినట్లు అమెరికా ప్రకటించింది. దానికి అనుగుణంగానే గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు ఉన్నాయి. అమెరికా కనుసన్నలలో నడిచే దేశాలు అది పాడిన పాటనే పాడుతున్నాయి. పాడిందే పాడా అన్నట్లుగా వెనిజులలో మానవ హక్కులు లేవన్నది వాటిలో ఒకటి. ఎన్నికలలో పోటీ చేసిన అందరి ఎన్నికల కమీషన్ ముందు హాజరైన అభ్యర్థులు తమ ప్రకటనలను నమోదు చేయటంతో పాటు తమ దగ్గర ఉన్న రికార్డులను సమర్పించారు. కేవలం ఒక్క గొంజాలెజ్ మాత్రమే సుప్రీం కోర్టును ఖాతరు చేయకుండా తన ఆరోపణలను రుజువు చేయడానికి అవసరమైన సాక్ష్యాలను సమర్పించడానికి విఫలమయ్యాడు. మంగళవారం నాడు ప్రారంభమైన వెనిజుల పార్లమెంటు సమావేశంలో ఫాసిస్టు వ్యతిరేక జాతీయ కమీషన్ ఏర్పాటుతో పాటు సైబర్ ఫాసిజం గురించి కూడా చర్చించనున్నారు. సామాజిక సంస్థల నెట్‌వర్క్ పేరుతో ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక కుట్రలు పన్నుతున్నాయి. వీటి గురించి కూడా పార్లమెంటు చట్టాలను రూపొందించేందుకు నియంత్రణ తలపెట్టింది. ఈ నెలాఖరులో ప్రభుత్వ కూల్చివేత కుట్రలో భాగంగా హింసాత్మక ఘటనలను సృష్టించేందుకు విదేశీ సంస్థలతో కలసి దేశంలోని మితవాద శక్తులు కుట్ర పన్నినట్లు ప్రభుత్వం ప్రకటించింది. దానిలో భాగంగా ఆ కుట్రలో భాగస్వాములైన వారిని పట్టుకునేందుకు దేశమంతటా గాలింపు చర్యలు చేపట్టారు. స్వచ్ఛంద సంస్థల ముసుగులో ఉన్నవారిని అదుపు చేసేందుకు కూడా పార్లమెంటులో చట్ట సవరణకు తలపెట్టారు. గతంలో పార్లమెంటు సమావేశాలకు ప్రకటించిన విరామాన్ని రద్దు చేసి అనేక చట్టాలను ఆమోదించేందుకు దేశంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దేశ ఎన్నికల సంఘం అధికారికంగా మదురో విజయాన్ని ఖరారు చేస్తూ ప్రతిపక్ష కూటమి తామే గెలిచినట్లుగా ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. దానికి అనుగుణంగానే ఐరాస నిపుణుల పేరుతో మదురోకు వ్యతిరేకంగా నివేదికను తయారు చేయించారు. ఎన్నికలకు ముందే సర్వేల పేరుతో ప్రతిపక్ష అభ్యర్థి ముందున్నట్లు ప్రచారం చేయటం తరువాత ఫలితాలు వచ్చినపుడు అక్రమాలు జరిగినట్లు యాగీ చేయటం తాజా ఎన్నికలతో పాటు 2018లో కూడా జరిగింది. లాటిన్ అమెరికా దేశాలను చూసినపుడు మొత్తంగా దాదాపు అన్ని దేశాలలో వామపక్షాలను వ్యతిరేకించే మీడియా నియంత్రణ, మితవాద శక్తుల అదుపులో ఉన్నాయి.జనం ఎక్కడికక్కడ జాగరూకులై వ్యతిరేకులు పన్నుతున్న ప్రభుత్వ కుట్రలను తెలియచేయాలని మదురో కోరాడు. ప్రభుత్వ వ్యతిరేక కుట్రలకు ఒక సాధనంగా ఉన్న ఎక్స్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు, వాట్సాప్ సేవ నుంచి వైదొలగాలని దేశ పౌరులను కోరాడు. సైబర్ ఫాసిస్టు శక్తులు జులై 28 నుంచి ఎన్నికల సంఘంతో పాటు 25 సంస్థల కార్యకలాపాలను దెబ్బ తీసే దాడులు జరిపాయని, అనేక సేవలకు అంతరాయం కలిగిందని ప్రభుత్వం ప్రకటించింది. అమెరికా విధించిన ఆర్థిక, రాజకీయ ఆంక్షల కారణంగా ఎగుమతి కోసం పెద్ద మొత్తంలో చమురు నిల్వలు వెనిజులా వాటిని విక్రయించలేకపోతున్నాయి. దీనితో ఆర్థికంగా సమస్య లను ఎదుర్కొంటున్నప్పటికీ కార్మికులను ఆదుకునేం దుకు సంక్షేమ చర్యలతో ముందుకు పోతున్నది. అన్ని విధాలుగా ప్రభుత్వం వైఫల్యం చెందిందనే అభిప్రాయాన్ని జనంలో కలిగించేలా అమెరికా చేస్తున్న కుట్రలను మదురో కలిగిం చాడు. ఇప్పుడు అన్ని అవాంతరాలను ఎదుర్కొంటారని కూడా.

# త్రిపురలో ఎన్నికల తీరిదీ!

దేశంలో ప్రజాస్వామ్యానికి ఎంత దుర్గతి పట్టిందో.. త్రిపురలో జరిగిన మూడెంచల స్థానిక సంస్థల ఎన్నికలు విధితమే. 2019 నాటి మూడంచెల స్థానిక సంస్థల ఎన్నికలకూ, ఐదేళ్ల తరువాత జరిగిన ప్రస్తుత ఎన్నికలు ఏమాత్రం తీసిపోలేదు. అప్పుడూ అవే దుర్మార్గాలూ, దౌర్జన్యాలూ, కిడ్నాప్లూ, హత్యలూ బిజెపి ఏలుబడిలో నిత్యకృత్యమయ్యాయి. పోటీలో గెలుపోటముల సంగతలా ఉంచుదాం. ప్రత్యర్థి పార్టీల వారిని నామినేషన్లనే వెయ్యనివ్వని ప్రజాస్వామ్య వ్యతిరేక దుష్ట సంస్కృతి త్రిపురలో 2019 ఎన్నికల నుంచి రాజ్యమేలుతోంది. ఈ ఆగస్టు 8న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు ఇప్పుడు వెల్లడవుతున్నాయి. త్రిపురలో 606 గ్రామ పంచాయతీలకు (మొదటి అంకెకు) సంబంధించి 6,370 సీట్లు ఉన్నాయి. నామినేషన్ల పరిశీలనానంతరం మూడో వంతు సీట్లలోనే ప్రత్యర్థి పార్టీలు పోటీ పడుతున్నాయని సుస్పష్టమైంది. అంటే నామినేషన్ల పరిశీలన పూర్తి అయ్యేటప్పటికి 6,370 స్థానాలకుగాను 4,349 స్థానాల్లో మినహా బిజెపి ఏ పార్టీ కూడా నామినేషన్ వేయలేకపోయింది. బిజెపి మూకలు బరితెగించి ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకున్నాయి. వెనక్కి తిరిగి వెళ్లని వారిని గాయపరిచారు. పొడిచి చంపారు. ఈ ఎన్నికల్లో జిల్లా పరిషత్ స్థానానికి అభ్యర్థిగా పోటీ చేసిన సీపీఎం నాయకుణ్ణి పోలీసుల ఎదుటే హత్య చేశారు.పోలీసుల ఎదుట నామినేషన్లు వేయాల్సిన దుస్థితి. దాడులు, దౌర్జనలు, నరమేధం సాగిస్తున్న బిజెపిపై వామపక్షాలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయగా%ౌ%నామినేషన్లను ఆ యా పంచాయతీల్లో కాకుండా పోలీసుల సమక్షంలో వేయాలని ప్రకటించారు. బిజెపి రాష్ట్ర ప్రభుత్వ కనుసన్నల్లో పోలీసుల సమక్షంలో నామినేషన్లు దాఖలు చేయడం మరింత హాస్యాస్పదమైంది. వేలాది స్థానాల్లో నామినేషన్లు వేయడానికి వెళ్లిన వామపక్షాల వారిని అధికార పార్టీ మూకలు వెంటాడి దాడులు చేస్తుంటే పోలీసులు ఎక్కడా నిలువరించలేక పోయారు. పైగా నామినేషన్లు వేయడానికి వస్తున్న వారిని తరిమి కొట్టారు. అందువల్లనే నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మూడింట రెండు వంతుల సీట్లు బిజెపి ఖాతాలోకి చేరాయి. ప్రతిపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐ వంటి వామపక్ష పార్టీల వారిని, కాంగ్రెస్ వారిని పోలీసుల ఎదుట నామినేషన్లు వెయ్యనివ్వని కారణంగానే బిజెపికి మూడింట రెండు వంతుల సీట్లు ఏకగ్రీవమయ్యాయి. ఇక మిగిలిన 2,021 (మూడో వంతు) స్థానాలకే ఎన్నికలు జరిగాయి. ఈ అననుకూల పరిస్థితుల్లో సీపీఎం, ఇతర వామపక్షాల వారు భర్తతో దాడులు చేస్తూనే నెత్తురోడుతూనే వెళ్లి కొన్నిచోట్ల నామినేషన్లు వేశారు. ఆ ఎన్నికల ఫలితాలు మొన్న ప్రకటన. వాటిలో బిజెపికి 1,598, సిపిఎంకు 150, కాంగ్రెస్‌కు 146, తిప్ర మోతా పార్టీకి 102 స్థానాలు వచ్చాయి. ఏకగ్రీవాలతో కలిపి బిజెపికి 5,945 సీట్లు వచ్చాయి. రెండో అంచె అయిన 35 పంచాయతీ సమితులకు సంబంధించి 423 స్థానాలకు




బిజెపి ఒక్క పార్టీయే అన్నింటికీ నామినేషన్లు వేసింది. ఇందులో సగం సీట్లలో ప్రతిపక్షాలను నామినేషన్లు వేయనివ్వలేదు. నామినేషన్ల ఉపసంహరణల అనంతరం 190 స్థానాలు బిజెపి ఖాతాలో పడిపోయాయి (ఏకగ్రీవాలయ్యాయి). మిగిలిన 233 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బిజెపికి 205, కాంగ్రెస్‌కు 8, సీపీఎంకు 7 స్థానాలు లభించాయి. ఏకగ్రీవాలతో కలిపి బిజెపికి 405 స్థానాలు వచ్చాయి. మూడో అంచె అయిన 8 జిల్లాల పరిషత్తులకు సంబంధించిన 116 స్థానాల్లో 114 స్థానాలకే ఎన్నికలు జరిగాయి. రెండు స్థానాల్లో బిజెపి అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిచారు. మిగిలిన 114 స్థానాల్లో నామినేషన్లు వేయకుండా బిజెపి చేసిన ప్రయత్నం విఫలం కావడానికి కారణం సిపిఎం అభ్యర్థి హత్యకు గురవ్వడమే. తమ మూకలు చేసిన ఈ హత్యతో బిజెపి వెనుకంజ వేసింది. దానివల్ల ఈ అంచే ఎన్నికలకు ప్రతిపక్షాలు పోటీ చేయడానికి పెద్దగా అడ్డంకులు ఏర్పడలేదు. అయినా ఎన్నికల ప్రచారాలు చేసుకోనివ్వరు. వామపక్షాల కార్యకర్తలను పోలీసులు చెల్లాచెదురు చేశారు. ఎన్నికలను బూటకం చేశారు. ఎన్నికలు జరిగిన 114 స్థానాలకు గాను బిజెపికి 101, కాంగ్రెస్‌కు 2, సిపిఎంకు 1 వచ్చాయి. ఏకగ్రీవాలతో కలిపి బిజెపికి మొత్తం 113 స్థానాలు వచ్చాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో అత్తెసరు మెజారిటీతో (రెండు సీట్ల ఆధిక్యంతో) విజయం సాధించిన బిజెపి..తన అడుగు జారిందని గుర్తించింది. దీనితో 2019 నాటి పంచాయతీ ఎన్నికల అక్రమాల ఆయుధాన్ని భుజాన వేసుకుంది. అప్పుడు మూడంచెల స్థానిక ఎన్నికల్లో 95 శాతం స్థానాలను బిజెపి ఏకగ్రీవం చేసుకుంది. మిగిలిన 5 శాతం ఇండిపెండెంట్లకు, చిన్నాచితకా పార్టీలకు వచ్చాయి. ఎన్నికల అక్రమాలకు నిరసనగా ప్రతిపక్షాలు ఎన్నికల బరి నుంచి తప్పుకున్నాయి. అధికార పార్టీ మూకలు, గూండాలకు వత్తాసుగా ప్రభుత్వ అధికార యంత్రాంగం, పోలీసులు కూడా ఉండటంతో అధికార పార్టీకి ఆయాచితంగా సీట్లు వచ్చి పడిపోతున్నాయి. ఇలాంటి వ్యవహారంలో ఆరితేరిన పార్టీ బిజెపి. దీన్ని మనం ప్రజాస్వామ్యమని ఎలా అనగలం?

# సూచనలకు మోకరిల్లుతున్న మోడీ



న్యూఢిల్లీ,మూడవసారి ఎన్‌డిఎ పక్షాల సహకారంతో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం 48 లక్షల 20 వేల 512 కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ తీరుతెన్నులను గుర్తించేందుకు దేశంలో ఉన్న పిడికెడు మంది శతకోటీశ్వరులను సంపదను కేంద్ర ప్రభుత్వం వంద కోట్ల మంది ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలి వేసినట్లు చెప్పవచ్చు. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను గమనిస్తే 100 కోట్ల మంది ప్రజలకు కేటాయించాల్సిన నిధులను అంబానీ, అదానీ, తదితర శత కోటీశ్వరులకు కట్టబెట్టేందుకు రూపొందించబడినట్లుగా అర్థమవుతోంది. అందుకే ఇది ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, మహిళా వ్యతిరేక, పారిశ్రామిక వ్యతిరేక బడ్జెట్‌గా చెప్పవచ్చు.మొత్తంగా సంక్షేమాన్ని వదులుకొనే మోడీ ప్రభుత్వ అభిరుచులు. బడ్జెట్ స్వరూపాన్ని ఒక్కమాటలో చెప్పాలంటే ఇది అన్ని వర్గాల సంక్షేమానికి గొడ్డలిపెట్టుగా ఉందని, సంపన్నుల బొజ్జలు నింపేందుకు పేదల కడుపు కొట్టేదిగా ఉందని స్పష్టంగా చెప్పవచ్చు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రవేశపెడుతున్న బడ్జెట్లలో ప్రజా సంక్షేమానికి క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తున్నది. 87 కోట్ల మంది పేదలకు ఉచిత బియ్యాన్ని ఇస్తున్నట్లు భవిష్యత్తులో కూడా దీనిని కొనసాగిస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రధాని చెప్పారు. దేశంలో రేషన్ కార్డులు లేనివారు ఎందరో ఈ లెక్కల్లో రాకుండా ఉన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఆహార సబ్సిడీకి 2022-23 బడ్జెట్‌లో రూ. 2,72,802 కోట్లు కేటాయించగా, 2023- 24లో రూ. 2,12,332 కోట్లు కేటాయించారు. ప్రస్తుత 2024 -25 బడ్జెట్‌లో రూ. 2,05,250 కోట్లు మాత్రమే కేటాయించారు.అంటే ఒక్క ఆహారంలోనే గత కాలంలో క్రమంగా రూ. 67,552 కోట్లు ఆహార సబ్సిడీలు తగ్గించారు. మొత్తంగా ఆహార సబ్సిడీకి 2022-23లలో కేంద్ర బడ్జెట్‌లో 6.51% నిధులను కేటాయించగా, 2024 -25లో 4.26% మాత్రమే కేటాయించడం జరిగింది. అదే విధంగా రైతుల ఉత్పత్తులకు ఇస్తున్న సబ్సిడీకి సంబంధించి 2022 -23లో రూ. 2,51,339 కోట్లు కేటాయించగా, 2023 -24 లో రూ. 1,88,894 కోట్లు, 2024- 25 బడ్జెట్లలో రూ. 1,64,000 కోట్లు కేటాయించారు. మూడు బడ్జెట్ల కాలంలో మొత్తంగా రూ. 87,339 కోట్ల సబ్సిడీని తగ్గించారు. రైతులకు ఇస్తున్న యూరియాకు 2022 -23లో రూ. 1,65217 కోట్లు కేటాయించగా, 2023 -24లో 1,51,100 కోట్లు, 2024 -25 బడ్జెట్‌లో రూ. 1,00,340 కోట్లు కేటాయించారు. అంటే రూ. 65,217 కోట్లు మూడు బడ్జెట్ల కాలంలో యూరియాకి ఇస్తున్న సబ్సిడీని తగ్గించి రైతులపై భారాన్ని పెంచారు.ఇతర బడా జాబితాలకు రూ. 16 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను రద్దు చేసిన మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో సాగుకు అప్పులు చేసింది. 5 లక్షల కోట్ల పంట రుణాలు మాఫీ చేయడానికి సిద్ధంగా లేవు. మొత్తంగా వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఇచ్చిన ప్రాధాన్యతను గమనిస్తే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. 2019-20లో 5.44%, 2020-21లో 5.08%, 2021- 22లో 4.06%, 2022- 23లో 3.84%, 2023-24లో 3.20%, 2024-25లో 3.15% నిధులు కేటాయించబడ్డాయి. 145 కోట్ల మందికి కడుపు నింపే అన్నదా తలకు ఇస్తున్న ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఏటా వ్యవసాయ రంగానికి కేటాయిస్తున్న బడ్జెట్ ఎలా తగ్గిస్తూ వచ్చారో స్పష్టంగా అర్థం అవుతుంది. జైజవాన్, జైకిసాన్ అంటున్న దేశంలో అన్నదాతలకు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ శక్తులు ఇస్తున్న ప్రాధాన్యత ఎంతో అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయ రంగానికి రైతులకు బడ్జెట్‌లో ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా అందించకుండా సంపాదన పెంచేందుకు వారికి రూ. 16 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను రద్దుచేసి వారికి అనేక రాయితీలు కల్పించి కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటూ వస్తోంది. అందువల్ల ఇది రైతుల ప్రభుత్వ ప్రయోజనాలను పట్టించుకోకుండా ఉన్న రైతు వ్యతిరేకమని అర్థం చేసుకోవచ్చు.మోడీ ప్రభుత్వం 2018లో తెచ్చిన ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకంలో 10 కోట్ల మంది సభ్యులున్నారు. రైతులకు ఎన్ని ఎకరాల భూమి ఉన్నదనే దానితో సంబంధం లేకుండా, కుటుంబంలో ఎంత మందికి పట్టా పాసు పుస్తకాలు ఉన్నాయనే పరిశీలన కోసం తీసుకోకుండా ఒక్కరిని మాత్రమే లెక్కగట్టి ఏటా రూ. 6000లు మూడు విడతలుగా ఎకౌంట్‌లో జమ చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోనే 47 లక్షల మంది రైతులుగా తెలుస్తున్నది. ఈ అవసరమైన అన్ని రైతులను పూర్తిగా లెక్కించి వారికి ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం అమలు చేయడానికి నిధులను కేటాయించడానికి మోడీ ప్రభుత్వం పూనుకోవడం లేదు. 2018 నాటి లెక్కల మీద ఆధారపడి నిధులను పెంచకుండా అన్యాయం చేస్తోంది. అంబానీ, అదానీల ఆస్తులకు సంబంధించి అక్రమ మార్గాల ద్వారా మోడీ ప్రభుత్వం అండదండలతో సంపాదించిన పరిశీలన హిండెన్‌బర్గ్ నివేదిక వివరంగా బయటపెట్టింది. దేశప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపిస్తే ప్రజల సంక్షేమాన్ని విస్మరించి పిడికెడు మంది భవన నిర్మాణ ప్రయోజనాలను ఎత్తుకొని ప్రధాని, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు పూనుకోవడం దేశ ప్రజలకు నష్టం. భారత దేశ ప్రయోజనాలకు వ్యతిరేకమైనది.

# వడ్డీ వ్యాపారి వేధింపులు..వివాహిత ఆత్మహత్య

ఏలూరు,వడ్డీ వ్యాపారి ఆగడాలకు ఓ వివాహిత బలై పోయింది. నలుగురిలో వడ్డీ వ్యాపారి చేసిన అవమానం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది. నూజివీడు మండలం ముక్కొల్లుపాడు గ్రామానికి చెందిన సక్కు అనే వివాహిత స్థానికంగా ఉండే ఓ వ్యాపారి వద్ద అప్పు తీసుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వ్యవసాయ పనులు లేక ఆమె ఆర్థికంగా ఇబ్బందులు పడుతోంది. అయితే అదే సమయంలో తన వద్ద తీసుకున్న అప్పు చెల్లించాలంటూ వడ్డీ వ్యాపారి ఒత్తిడి చేశాడు. పనులు లేక ఇబ్బందులు పడుతున్నామని కొన్ని రోజులు ఆగిన తర్వాత చెల్లిస్తానంటూ సక్కు ప్రాధేయపడింది.అయితే ఆమె ఇంటికి వచ్చిన నిందితుడు నగదు చెల్లించాలంటూ డిమాండ్ చేశాడు. చుట్టుపక్కల వారు రావడంతో మరింత రెచ్చిపోయి నానా మాటలు అని అవమానించాడు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన సక్కు ఇంట్లో ఎవరూ లేని సమయంలోఉ రివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. విషయాన్ని గోప్యంగా ఉంచిన గ్రామపెద్దలు రాజీ చేసేందుకు చర్చలు జరిపారు. అయితే ఘటనపై సమాచారం అందుకున్న ఏలూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మహిళ బలవన్మరణానికి పాల్పడడంతో వడ్డీ వ్యాపారిపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అంటువ్యాధుల నివారణకు చర్యలు

విజయవాడ,గ్రామల్లో అంటువ్యాధుల నివారణకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటు న్నారు. ఇటీవలి వర్షాలకు పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సహాయక చర్యలు తీసుకున్నారు. పచ్చదనానికి తోడు పరిశుభ్రతతో ప్రజలకు వైద్యం చేరువ చేసే కార్యక్రమం ఊపందుకుంది. చంద్రబాబు అధికారం చేపట్టాక వరుస సమీక్షలతో కార్యక్రమాలను పట్టాలకు ఎక్కించే ప్రయత్నంలో ఉ న్నారు. ఆస్పత్రుల్లో పెద్ద ఎత్తున వసతుల కల్పనతో పరిస్థితి మారుతోంది. వ్యాధి నిరోధక టీకాలైన మిజిల్స్, రుబెల్లా తదితర వ్యాక్సిన్‌ల ద్వారా వ్యాధినివారణకు ప్రభుత్వం నడుం బిగించింది. నెలల నుంచి 15 ఏళ్లలోపు వయస్సుగల పిల్లలకు మిజిల్స్, రుబెల్లా, తట్టు టీకాలను వేయించవచ్చని వైద్యాధికారులు తెలిపారు. గతంలో వేయించిన పిల్లలకు వ్యాక్సినేషన్ డ్రైవ్‌లో అదనపు డోసును వేయించవచ్చని వైద్యాధికారులు స్పష్టం చేశారు. ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలతో పాటు జిల్లా వైద్యాధికారులు వ్యాక్సినేషన్ పై ప్రచారం జరుపుతున్నారు. జిల్లాల్లోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, బస్తీల్లో పోస్టర్లు, కరపత్రాలతో పాటు అవగాహన సదస్సుల ద్వారా టీకాలపై ప్రచారం, అవగాహన కల్పించారు. వ్యాధులు వచ్చిన తరువాత దవాఖానలకు పరుగెత్తడం కంటే రోగాలు రాకుండా ముందుజాగ్రత్త పడడమే ఉత్తమమని, అందుకోసం వ్యాధినిరోధక శక్తిని పెంచే టీకాలు వేయించాలని వైద్యులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. మిజిల్స్, రుబెల్లా టీకాలు వేయడం వల్ల వ్యాధులు రాకుండా ఉంటుందని పలు అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు చెబుతున్నారు. వ్యాధులు రాకుండా ముందస్తు వ్యాక్సినేషన్ చేయించుకోవడం, ఒక వేళ రోగాలు వ్యాపిస్తే వాటిని ప్రారంభదశలోనే గుర్తించి, సరైన చికిత్స చేయడం తదితర వాటిపై వైద్యాధి కారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ టీకాల వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, వాటిపై ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోనవసరంలేదని వైద్యాధికారులు స్పష్టం చేశారు. గతంలో వేయించుకున్నవారు మళ్లీ వేయించుకోవచ్చని సూచిస్తున్నారు.

# హింసాత్మక ఘటనలు బాధాకరం

న్యూఢిల్లీ, బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు చాలా బాధాకరమని, బంగ్లాలో శాంతి నెలకొల్పేందుకు కృషిచేస్తానని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. బంగ్లా అల్లర్లతో అల్పసంఖ్యాక వర్గాలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, వారికి ఏం కాదని భరోసా ఇస్తున్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.బంగ్లాదేశ్‌లోని హిందువులు, మైనారిటీ భద్రతలపై 140 కోట్ల మంది భారతీయులు ఆందోళనలో ఉన్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. స్వాతంత్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ అనతరం ఎర్రకోటపై జాతినుద్దేశించి ఆయన ప్రసంగించారు. భారత్ పొరుగు దేశాల్లో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరి యాలని భారత్ కోరుకుంటుందని.. అక్కడ పరిస్థితులు త్వరలోనే సాధారణ స్థితికి వస్తాయని ఆశిస్తున్నా మన్నారు. అలాగే అక్కడి హిందువులు, మైనారిటీలకు భద్రత కల్పించాలని.. మన పొరుగు దేశం సుఖశాంతుల బాటలో నడవాలని ఆకాంక్షిస్తున్నారు. మానవ జాతి సంక్షేమం కోసమే భారత్ ఆలోచిస్తుందన్న ఆయన.. భారత్ తన వికాస్ యాత్రలో రాబోయే రోజుల్లో బంగ్లాదేశ్‌కు అండగా ఉంటుందన్నారు. ఇదిలా ఉండగా.. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. ప్రధానిగా షేక్ హసీనా రాజీనామా హింసాత్మక దాడులు మరింత ఎక్కువయ్యాయి. రాజీనామా అనంతరం ఆమె భారత్‌కు చేరుకున్నారు. హిందువులతో పాటు మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరిగాయి. ఆలయాలపై సైతం దాడులకు తెగబడుతూ దోచుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడి పరిస్థితులపై ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్లో హిందువుల సురక్షితపై భారతీయులు ఆందోళనలో ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఎప్పుడూ బంగ్లాదేశ్ పురోగతిని ఆశించే శ్రేయోభిలాషి. త్వరలోనే అక్కడి పరిస్థితులు సాధారణస్థితికి వస్తాయని ఆశిస్తున్నాను. అక్కడ ఉన్న మైనార్టీలు, హిందువుల సురక్షితను భారత్ కోరుకుంటోందని ప్రధాని తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఇకపోతే పలు రంగాల్లో మహిళలు నాయకత్వ బాధ్యతలు చేపడుతున్నారని ప్రధాని పేర్కొన్నారు. అయినా ఇటీవల కొన్ని పరిణామాలు తనను ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. మన తల్లులు, సోదరీమణులపై జరుగుతున్న దాడులపై ప్రజల్లో ఆందోళన ఉంది. దానిని నేను అర్థం చేసుకొంటాను. దీనిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో పాటు సమాజం కూడా తీవ్రంగా పరిగణించాలి. మహిళలపై దాడుల కేసులను వేగంగా దర్యాప్తు చేయాలి. నిందితులకు కఠిన శిక్షలు విధించాలి. ఇది సమాజంలో నమ్మకాన్ని పెంచుతుందని వెల్లడించారు. మన విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఉండాలని కోరుకోను. మధ్యతరగతి వర్గాలు పిల్లల విద్యపై ఇందుకోసం రూ.లక్షలు ఖర్చు పెడుతున్నాయి. మన యువత ఇక్కడే చదువుకొనేలా విద్యావ్యవస్థను అభివృద్ధి చేయాలి. విదేశీయులే ఇక్కడికి వచ్చి చదువుకొనేలా ఉండాలి. మనం బిహార్‌లో నలందా విశ్వవిద్యాలయాన్ని పునరుద్ధరించాం. కానీ, విద్యావ్యవస్థలో శతాబ్దాల నాటి నలందా స్ఫూర్తిని తిరిగి నిలబెట్టాలని అన్నారు. సుప్రీం కోర్టు యూనిఫామ్ సివిల్ కోడ్‌పై చర్చించి ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న సివిల్ కోడ్ మతపరమైంది. వివక్ష చూపుతుంది. విస్తృత స్థాయిలో దీనిపై చర్చ జరగాలి. సెక్యూలర్ సివిల్ కోడ్‌ను డిమాండ్ చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దేశంలో సమతౌల్యం దెబ్బతీయడానికి కొందరు ప్రతికూల ఆలోచనాధోరణి ఉన్నవారు యత్నిస్తున్నట్లు ప్రజలు అర్థం చేసుకోవాలి. వారసత్వం, కులతత్వం సమాజాన్ని దెబ్బతీస్తాయి. ఈ రాజకీయాలను మనం వదిలించుకోవాలని కూడా ప్రధాని కులగణనపై పరోక్షంగా హితవు పలికారు.

# మెడికల్ కాలేజిల్లో అదనంగా 75 వేల సీట్లు

న్యూఢిల్లీ,వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో అదనంగా 75 వేల సీట్లు కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఎర్రకోట మీదుగా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం ఇచ్చిన ఆయన ఈ ప్రకటన చేశారు. దేశవ్యాప్తంగా హెల్త్‌కేర్ రంగంలో సిబ్బంది కొరత ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ సమస్య తీర్చాలని ప్రభుత్వం ముందుకి ఎన్నో డిమాండ్‌లు వచ్చాయి. ఈ క్రమంలోనే మోదీ చేసిన ప్రకటన కీలకంగా మారింది. అడ్మిషన్‌ల కోసం ఎంతో డబ్బు ఖర్చు చేసి సీట్ రాక ఇబ్బంది పడుతున్న విద్యార్థులను ఉద్దేశించి ఈ ప్రకటన చేశారు మోదీ. ఇకపై ఈ ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అన్నారు. గత పదేళ్లలో దాదాపు లక్ష వరకూ మెడికల్ సీట్లు పెంచామని స్పష్టం చేశారు. అయినా..ఏటా కనీసం 25 వేల మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లి అక్కడ మెడిసిన్ చదువు తున్నారని అన్నారు. ఈ సమస్య లేకుండా వచ్చే ఐదేళ్లలో మెడికల్ సీట్‌లు పెంచాలని నిర్ణయించుకున్నట్టు వెల్లడించారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ 88శాతం మేర మెడికల్ కాలేజ్‌ల సంఖ్య పెరిగినట్టు ఆరోగ్యశాఖ వెల్లడించింది. 2014లో 387గా ఉన్న కాలేజీల సంఖ్య ఇప్పుడు 731కి పెరిగిందని స్పష్టం చేసింది. హాస్పిటల్స్ సంఖ్యనీ పెంచనున్నట్టు ఇప్పటికే మోదీ సర్కార్ ప్రకటించింది.

## ప్రజా చైతన్యంతోనే పారిశుద్ధ్యం సాధ్యం

హైదరాబాద్,పంచాయితీల్లో పచ్చదనం పారిశుద్యం కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలన్న లక్ష్యం కానరాడంలేదు. గతంలో బిఆర్‌ఎస్ పాలకులు ప్రచారం చేసినా పెద్దగా జాగలేకుండా పోయింది. ప్రజల భాగస్వామ్యం లేకపోవడం కారణంగా గ్రామాల్లో పారిశుద్యం లోపించి విషజ్వరాలు వ్యాపిస్తున్నాయి. దోమలు స్వైర విహారం చేస్తున్నారు. ప్రజలు మంచం పట్టారు. పారిశుధ్యం, పచ్చదనం, తాగునీరు అందరి హక్కుగా ఉండాలి. నిధులు ఖర్చు చేసినా పరిస్థితిలొఓ మాత్రం మార్పు కానరావడం లేదు. ప్రతీ పల్లె పచ్చగా ఉండేందుకు ప్రణాళిక సిద్దం చేసి అమలు చేయాలి.. పల్లె పట్టణ ప్రగతి కార్యక్రమాలతో మార్పు కనిపించాలి. ప్రతీ పల్లె పచ్చగా పారిశుధ్య లోపం లేకుండా ఉండాలని అందరికీ కనీస మౌలిక సదుపాయాలు అందాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇందుకు అధికారుల సంకల్పం కూడా తోడవ్వాలి. గ్రామాల్లో శ్రమదానాలు చేపట్టాలి. పల్లెల్లో శ్రమదానాలకు యువత ముందుకు వచ్చేలా చేయాలి. గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పరిశుభ్రంగా ఉంచుకునేలా చైతన్యం చేయాలి. గ్రామాల్లో అధికారులు కూడా తరచూ తనిఖీల్లో పాల్గొనాలి. పారిశుధ్యం మెరుగుపడేలా అధికారులు ప్రత్యేక కృషి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేయాలి. నిత్యం పారిశుధ్యం పనులు చేసే కార్మికులు ఏనాటి నుండో చాలీచాలని జీతాలతో గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న వారి జీవితాల్లో మార్పులు తీసుకు రావడంతో పాటు వారి వేతనాలు పెంచే కార్యక్రమం చేపట్టాలి. గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యమివ్వాలనే ఉద్దేశంతో పారిశుధ్య కార్మికులను ప్రతీ గ్రామపంచాయతీలో నియమించాలి. జిల్లాలో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు కూడా పారిశుధ్యకార్మికులను నియమించుకునే అవకాశలుండాలి. ఒక్కో జిల్లాలో ఇప్పటికే మేజర్ గ్రామపంచాయతీల్లో 900మందికి పైగా పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరు కేవలం మేజర్ గ్రామ పంచాయతీలకే పరిమితం అయ్యారు. అయినా వేలాదిమంది తెచ్చి పడేస్తున్న చెత్తా చెదారం పదిమందితో తొలగించడం సాధ్యం కాదు. అందువల్ల అందరూ విధిగా నిబందనల మేరకు చెత్తను పారేసేలా చేయాలి. అన్ని పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులు ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఇందుకు అవసరమైన నిధులు కేటాయించాలి. ప్రతీ పల్లె చక్కటి వాతావరణంలో ఉండాలని, తాగునీరు, పచ్చదనం, పారిశుధ్యం అందరి హక్కుగా ఉండాలని కోరుకుంటున్న వేళ ..ప్రజలు కూడా అందుకు సన్నద్దంగా ఉండాలి.

## భగత్‌సింగ్ పుస్తకం ఆదర్శం కావాలి

న్యూఢిల్లీ,ఒక వివేకానందుడి దేశభక్తి... ఒక భగత్‌సింగ్ ఆత్మశక్తి, ఒక గాంధీజీ ఆశయస్ఫూర్తి.తో మనమంతా ముందుకు సాగాలి. అలా సాగితేనే డే మనం నిజమైన భారతీయులం. భగత్ సింగ్ రాసిన పుస్తకం 'నా నెత్తురు వృథా కాదు...' వాస్తవానికి ఒక సునామీ. భగత్‌సింగ్ మనోభావాలు అవగతమైతే, మనకు నరనరాల్లో విద్యుత్తు ప్రసరిస్తుంది. నెత్తురు ఉడుకుతుంది. దేహం పులకిస్తుంది. 'నన్ను మీరు చూడాల్సింది- నేరస్థుడిగా కాదు, యుద్ధఖైదీగా... నేను చేసింది నేరంకాదు, యుద్ధం... నేను గురికావాల్సింది ఉరితాడుకు కాదు- ఫిరంగికి!' అంటూ, 'రండిరా... ఇదే కాల్చుకొండిరా' అని గర్జించిన మన టంగుటూరి ప్రకాశం మాదిరే భగత్‌సింగ్ నిప్పులు చెరిగాడు. బలిదానానికి సిద్ధపడ్డాడు.లండన్ పోయి బారిస్టర్ చదువుతానన్న పెద్దకొడుకుతో మహాత్మా గాంధీ ఏమన్నారో తెలుసా? 'సత్యాగ్రహంలో పాల్గొని జైలుకు వెళ్ళడమే అంతకన్నా విలువైన విద్యాభ్యాసం. కారాగారం దేశభక్తిని అలవరుస్తుంది. క్రమశిక్షణను నేర్పిస్తుంది. చదువుల పరమలక్ష్యం అదే. ఈ దేశంకోసం పోరాడటమే నీ తక్షణ కర్తవ్యం' అన్నారు. నేటి భారతీయులలో అత్యధిక శాతానికి నాటి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములయ్యే అదష్టం లేదనే చెప్పాలి. ఇప్పటి మనలో చాలామందికి అప్పటి రోజుల్లో దేశం కోసం ప్రాణత్యాగం చేసే అవకాశం లేదు. కానీ, మన జాతి ప్రగతికి, మన స్వాతంత్ర్య సమరయోధులు కలలుగన్న భారతదేశ నిర్మాణానికి వీలైనంత మేర శ్రమించడం కోసం మనం జీవించాల్సిన సమయమిది. బాపూజీ కలలు సాకారం చేసే గొప్ప అవకాశం ఇవాళ మన చేతుల్లో ఉంది. పరుల బాధను తన బాధగా భావించగలవారే నిజమైన మహనీయులు అన్నది బాపూజీకెంతో ఇష్టమైన శ్లోకం. ఏ భారతదేశం కోసం బాపూజీ తన జీవితాన్ని తృణప్రాయంగా అర్పించారో, ఎలాంటి సౌభాగ్య భారతం గురించి కలలుగన్నారో దాన్ని సాకారం చేయడం కోసం నేడు కొన్ని కోట్లమంది భారతీయులంతా చిత్తశుద్ధితో కలసికట్టుగా కృషిచేస్తున్నారు. వారి స్ఫూర్తితో ముందుకు సాగడమే మనకర్తవ్యం కావాలి.

## టూర్ రచ్చ రచ్చ!

అమరావతి,ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడ్డా వైసీపీ, టీడీపీ మధ్య వార్ నడుస్తోంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో వైసీపీ వర్సెస్ నారా లోకేశ్ అన్నట్టు పరిస్థితి ఉందని చర్చ జరుగుతోంది. ఒకరి పోస్టులకు మరొకరు కౌంటర్లు ఇస్తున్నారు.తాజాగా నారా లోకేశ్ ను లక్ష్యంగా చేసుకుని వైసీపీ సోషల్ మీడియాలో ఒక పోస్టు చేసింది. 'హే లోకేశ్.. జూలై 30, 31, ఆగస్టు 1, 2, 3, 4, 5 తేదీల్లో నువ్వు దేశం విడిచి ఎక్కడికి వెళ్లావు? ఎవరితో చెప్పకుండా, ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఏ దేశం వెళ్లావు? విదేశాల్లో నువ్వు చేసిన నిర్వాకాలేంటి?' అంటూ వైసీపీ.. నారా లోకేశ్ ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలకు దిగింది. ఈ పోస్టును లోకేశ్ ఎక్స్ హ్యాండిల్ ను ట్యాగ్ చేసింది.వైసీపీ పోస్టుకు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు."ఫేకు జగన్.. నాది రెడ్ బుక్ మాత్రమే కాదు ఓపెన్ బుక్ కూడా! నీలాగా నాకు క్విడ్ ప్రో కో, మనీ లాండరింగ్ వ్యవహారాలు, సీబీఐ కేసులు లేవు. విదేశాలకు వెళ్లాలంటే నీ మాదిరిగా కోర్టు అనుమతులు తీసుకోవాల్సిన అవసరం నాకు లేదు. బాధ్యత గల రాష్ట్ర మంత్రిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతితోనే విదేశాలు వెళ్ళాను. జనాలు కొట్టిన స్లిప్పర్ షాట్ నుండి కోలుకోవడానికి కొంత టైం పడుతుంది... చిల్ బ్రో! సరే కానీ బాబాయ్ ను లేపేసింది ఎవరో చెప్పే దమ్ముందా జగన్?".. అంటూ లోకేశ్ తన పోస్టులో ధీటుగా ప్రతిస్పందించారు. అంతేకాకుండా.. ఫేక్ జగన్, ఆంధ్రప్రదేశ్ అంటూ హ్యాష్ ట్యాగులను కూడా తన పోస్టుకు లోకేశ్ జోడించారు. అలాగే తన విదేశీ టూరుకు సంబంధించిన ట్రాన్సిట్ పత్రాన్ని కూడా ఆయన పోస్టు చేశారు. అందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి తీసుకుని లోకేశ్ జర్మనీలో పర్యటించినట్టు ఉంది.లోకేశ్ ప్రతిస్పందనతో తృప్తిపడని వైసీపీ ఆయనను మరోసారి కెలికింది. 'లోకేష్ చివరకు నువ్వు నిజం ఒప్పుకోక తప్పలేదు.. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి కూడా ప్రజలెవ్వరికీ చెప్పకుండా వారం రోజులు విదేశాలకు చెక్కేశావ్..మేం ప్రశ్నిస్తే కాని నువ్వు బయటపెట్టలేదు. నువ్వు ఓపెన్ బుక్ అయితే నీ టూర్ షెడ్యూల్ అధికారికంగా ఎందుకు విడుదల చేయలేదు?..నీకోసం ఆగస్టు 2న జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఎందుకు ఆగస్టు 7కు వాయిదా వేయించావు?..ఇన్నిరోజులపాటు ఆ టూర్ సమాచారాన్ని ఎందుకు దాచావ్?..ఎక్కడకు వెళ్లావో నిర్భయంగా చెప్పొచ్చుగా?

# తుంగభద్ర నీటి వ్యధ...


అమరావతి,తుంగభద్ర జలశయం 19వ గేటు ఆగస్టు 10వ తేదీ అర్ధరాత్రి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయింది. సుమారు 60 టిక్కీల నీరు వృధాగా సముద్రంలోకి వదిలేయాల్సి వస్తుందని అధికారులు ప్రకటించారుఈ డ్యాంపై ఆధారపడిన కరువు పీడిత ప్రాంతాల రైతుల గుండెలు అవిసిపోతున్నాయి. ఈ ఖరీఫ్‌కు అవసరమైన వర్షాలు జులై నెలలో రాగా రాయలసీమ జిల్లాల్లో పంటల సాగు విస్తీర్ణం అంచనా తగ్గిపోయిందని అధికార లెక్కలు చెబుతున్నాయి. కర్ణాటక వర్షాల వర్షాల వల్ల తుంగభద్రకు పోటెత్తడంతో దిగువ, దిగువ కాలువల కింద వున్న రైతులలో చిరించిన ఆశలు అడియాశలయ్యాయి. తెగిన గేటు చూసేందుకు కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల పాలక పార్టీల నాయకుల పర్యటనల హెూరు ఉధృతంగా సాగుతోంది. ఈ ఆపత్కాలాన్ని కూడా తమ రాజకీయాలకు ఉపయోగించుకుని రెండు రాష్ట్రాల మధ్య తగువు పెట్టడానికి బిజెపి ప్రయత్నిస్తోంది. కొట్టం కాలి ఒకడు ఏడుస్తుంటే, మరొకడు చుట్ట అంటించుకోవడానికి నిప్పడిగినట్లు వుంది పరిస్థితి. మొన్నటి వరకు తమ ఏలుబడిలోనే కర్ణాటక వుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఇప్పుడు తమకు అండగా ఉంటుందని, తుంగభద్ర డ్యాం కేంద్ర జలవనరుల శాఖ కింద వుంటుందనే పరిశీలన మరచి మాట్లాడుతున్నారు. వృధా అవుతున్న నీటిని అరికట్టడానికి స్టాప్ లాగ్‌ను అమర్చడానికి నిపుణులు చేస్తున్న తక్షణ ప్రయత్నాలు త్వరగా ఫలవంతం కావాలని ఆశిద్దాం. శాశ్వతంగా చేపట్టాల్సిన చర్యల కోసం ప్రభుత్వాలను డిమాండ్ చేద్దాం.

దప్పిక అయినప్పుడు బావి తవ్వితే ఎలా?

ఎంతటి నిపుణతతో, సమర్ధతతో నిర్మించిన ప్రాజెక్టు అయినా నిర్వహణ సక్రమంగా కన్నీటి వ్యధగానే మిగులుతుంది. ప్రకృతిలోని సమస్త భౌతిక వస్తువులు మార్పు చెందడం సహజం. తుంగభద్ర జలాశయపు గేటు విరిగిపోవడం అసహజమేమీ కాదు. అయితే ప్రతి సంవత్సరం వర్షాలకు ముందుగానే జలాశయపు గేట్లు, లాకుల లాంటి వాటన్నింటి పనితీరును సక్రమంగా పరీక్షించాలి. గేటు కొట్టుకు పోయే పరిస్థితి వచ్చిందంటే పర్యవేక్షణ సరిగా లేదని అర్థం. కనీసం గ్రీజు కూడా సకాలంలో పూయ షెట్టర్లు మొరాయించిన పరిస్థితిని చూస్తున్నాము. కాలువల్లో పెరిగిపోయిన కంప చెట్లు, తెగిపోయిన కల్వర్టులు, ప్రతి సంవత్సరం పడుతున్న గండ్లు పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనాలు. దప్పిక వేసినప్పుడు బావులు తవ్వడం మన ప్రభుత్వాలకు అలవాటయ్యింది. ఈ ప్రాజెక్టుల నిర్వహణకు అవసరమైన నిధులు ఇవ్వడంలో, సిబ్బందిని నియమించడంలో విఫలమైన ప్రభుత్వాలు, వీటి నిర్వహణ గాలికి వదలి ప్రభుత్వాధినేతల ప్రాపకం కోసం వెంపర్లాడే నివేదిక ఈ పరిస్థితికి బాధ్యులు. గతంలో పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు విరిగిపడడం, రెండు సంవత్సరాలకు ముందు అన్నమయ్య ప్రాజక్టు, బి.టి (భైరవాని తిప్ప) ప్రాజెక్టు గేటు లీకేజీ ద్వారా నీరు వృధా కావడం, ఇప్పుడు ఏకంగా గేటు ప్రవాహంలో కొట్టుకుపోవడం చూస్తున్నాం. ప్రభుత్వ నేతలు, సాగునీటి స్థాయి వీటి నుంచి గుణపాఠాలు నేర్చుకోవడం లేదు. వెంటనే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం అలవాటుగా మారింది. వీటి బాధ్యతారాహిత్యం ఫలితంగా రైతాంగానికి జరిగిన ఘోరమైన అన్యాయాన్ని కప్పిపుచ్చుకుంటున్నారు. అనంతపురం జిల్లాలో గత సంవత్సరం ఖరీఫ్‌లో మొత్తం 31 మండలాల్లో 28 మండలాలు, రబీలో 18 మండలాలను కరువు మండలాలుగా గత ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఖరీఫ్‌లో 4.5 లక్షల హెక్టార్లు సాగు కావాల్సి ఉండగా జులై చివరి నాటికి కేవలం 80 వేల హెక్టార్లలో మాత్రమే సాగు అయ్యిందంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థమవుతుంది. రాయలసీమ వ్యాప్తంగా తరతమ తేడాలతో ఇదే పరిస్థితి వుంది. డ్రిప్ ద్వారా చుక్క చుక్క నీటితో పంటలు సాగు చేస్తున్న సీమ రైతుల ముందు పదుల టియంసీల నీరు వృధాగా పోతుంటే వారు అనుభవించే మానసిక వ్యధను పాలకులు గుర్తించడం లేదు. ఎన్నికలకు ముందు ప్రతి ఒక్కరు నీళ్ళు ఇస్తామని, రాయలసీమను సశ్యశ్యామలం చేసిన పాలక, ప్రతిపక్షాలు పోటీ పడి వాగ్దానాలు చేస్తున్నాయి. ప్రాజెక్టులను కూడా సక్రమంగా పర్యవేక్షించడం, నిర్వహించడం చేతకాని పాలకులు ప్రతి ఒక్కరు ఎలా, ఎక్కడి నుండి నీళ్ళు ఇస్తారని ప్రజలు నిలదీస్తారనే భయం, సిగ్గు లేకుండా అబద్ధాలు చెబుతూనే వున్నారు.

తుంగభద్ర డ్యాం చరిత్ర

తుంగభద్ర నది కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవహిస్తుంది. తుంగ-భద్ర నదులు కర్ణాటకలోని పశ్చిమ కనుమల్లో ప్రారంభమై షిమోగా 'కూడాలి' వద్ద కలిసి అక్కడి నుండి తుంగభద్రగా మారుతుంది. అక్కడి నుండి 531 కేంద్రాలు ప్రవహించి మన రాష్ట్రంలోని కర్నూలు జిల్లాలో సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లో 1867-1905 మధ్య తీవ్ర కరువులు వచ్చి లక్షల మంది చనిపోయారు. కరువుల నుండి ప్రజలను కాపాడలేకపోతే తమ పాలనకే ముప్పు వస్తుందని గ్రహించిన బ్రిటీష్ వలస పాలకులు ఈ ప్రాంతంలో ప్రాజెక్టుల నిర్మాణానికి అనేక ప్రయత్నాలు చేశారు. విజయనగర రాజుల కాలంనాడే తుంగభద్ర నదిపై నిర్మించిన 17 ఆనకట్టలను పరిశీలించిన బ్రిటీష్ చీఫ్ ఇంజనీర్ కల్నల్ స్మార్ట్



తుంగభద్ర డ్యాం నిర్మాణంపై 1902లో భారత ప్రభుత్వపు మొదటి నీటిపారుదల శాఖ కమీషన్‌కు రిపోర్టు పంపారు. ఆ తర్వాత 1906లో లార్డ్ మెకంజీ సమగ్ర నివేదికను పంపారు. అనేక మార్పులు, చేర్పుల తర్వాత 1930లో మద్రాసు-హైదరాబాద్ (నిజాం ప్రభుత్వం) ప్రభుత్వాలు జైంట్ ప్రాజెక్టుగా తుంగభద్ర జలశయ నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించాయి. 1944 జూన్‌లో ఆ రెండు ప్రభుత్వాల ఒప్పందం ప్రకారం మల్లాపురం (ప్రస్తుతం డ్యాం వున్న స్థలం) వద్ద ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. 1945లో ప్రారంభించిన పనులు 1948లో హైదరాబాద్‌లో నైజాం ప్రభుత్వం పతనమైన తర్వాత, ప్రముఖ ఇంజనీర్ ఎం.విశ్వేశ్వరయ్య బోర్డు ఆఫ్ చీఫ్ ఇంజనీర్‌గా ఎన్నిక కావడంతో వేగవంతమైంది. 1958 జూన్ నాటికి ప్రాజెక్టు పూర్తయింది. ఈ జలశయంలో 131.30 టియంసీల నీరు నిల్వ వుండేటట్లు నిర్మించారు. ఈ ప్రాజెక్టు నుండి సుమారు 230 టియంసీల నీరు ప్రవహిస్తుంది. 1953 జులై 1న కుడి, ఎడమ కాలువలకు మొదటిసారిగా నీరు వదిలారు.

బిజెపి కపటత్వం

అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలకు జీవనాడి తుంగభద్ర ప్రాజెక్టు. డ్యాం నుండి ఎగువ (హెచ్.ఎల్.సి) కాలువ కర్ణాటకలో 105.437 కి.మీ ప్రవహించి, 4200 క్యూసెక్కుల సామర్థ్యంతో అనంతపురం జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఈ జిల్లాలో 84.243 కి.మీ ప్రవహించి మిడ్ పెన్నార్ ప్రాజెక్టులోకి చేరుతుంది. ఈ కాలువ ద్వారా కర్ణాటక 17.50 టియంసీలు, ఆంధ్రప్రదేశ్ 32.5 టియంసీలు వినియోగించుకోవాలి. దిగువ (ఎల్ఎల్‌సి) కాలువ కర్ణాటకలో 25.58 కి.మీ ప్రవహించి కర్నూలు జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఈ కాలువ ద్వారా కర్ణాటక 22.5, ఆంధ్రా 29.50 టియంసీల నీరు వినియోగించుకోవాలి. 131 టియంసీల సామర్థ్యంతో నిర్మించిన తుంగభద్ర డ్యాం పూడిక వల్ల నేడు వంద టియంసీలకు మించి నిలువ పెట్టే పరిస్థితి లేదు. ఈ రెండు కాల్వలకు ఈ రెండు కాల్వలకు పక్కన కర్ణాటక వుండడంతో కిందకు నీరు రాకుండా అనేక ఆటంకాలు కలుగుతున్నాయి. కర్ణాటకలో మరోసారి బిజెపి అధికారంలోకి రావడం కోసం భద్ర నదిపై 'భద్ర ఆనకట్ట'ను నిర్మించాలని అప్పటి కర్ణాటక ప్రభుత్వం తీర్మానం చేసింది, వెనువెంటనే జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం గుర్తించి 2022 కేంద్ర బడ్జెట్‌లో రూ.5,500 కోట్లను కేటాయించడం ఆగమేఘాల మీద జరిగింది. తుంగభద్ర ప్రాజెక్టుకు ప్రధాన నీటి ఆధారం భద్ర నదే. ఈ ప్రాజెక్టు వల్ల తుంగభద్ర ప్రాజెక్టులోకి నీరు పూర్తిగా తగ్గిపోతుంది. దీనివల్ల నిత్య కరువు పీడిత ప్రాంతంగా వున్న రాయలసీమ ప్రాంతం ముఖ్యంగా అనంతపురం జిల్లా తీవ్రంగా నష్టపోతుంది. ఈ జిల్లాకు వుండే ఒకే ఒక నికర సాగు నీటి వనరు హెచ్.ఎల్.సి మాత్రమే. దీనికింద 1,45,236 ఎకరాల ఆయకట్టు వుంది. డ్యాం చరిత్రలో ఏనాడు పూర్తి ఆయకట్టు సాగు కాలేదు. ఇప్పుడు తుంగభద్ర గేటు కొట్టుకుపోవడానికి కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం కారణమని, ఆ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గట్టిగా వ్యవహరించాలని రెండు రాష్ట్రాల మధ్య తగాదాలు పెట్టే ప్రయత్నం చేసింది. కొంపకు నిప్పు పెట్టి నీళ్ళతో ఆర్పమని సలహా చెప్పినట్లు వుంది బిజెపి తీరు.131 టియంసీల సామర్థ్యంతో నిర్మించిన తుంగభద్ర ప్రాజెక్టు వాలుగా వుండడంతో వరద నీటి ప్రవాహం వల్ల పూడిక పెరిగి ప్రతి సంవత్సరం 1/2 టియంసి తగ్గిపోతుంది. దీనివల్ల బచావత్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునళ్లు ఇచ్చిన తీర్పుల కేటాయింపులకు, వాస్తవ నీటి వినియోగానికి చాలా వ్యత్యాసం ఉంది. ఈ ప్రాంత రైతులు, మేధావుల ఒత్తిడితో గతంలో ఎన్.టి.రామారావు, ఆ తర్వాత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి నీటి సామర్థ్యం పెంచడానికి, హెచ్.ఎల్.సి కి సమాంతర కాలువ నిర్మించడానికి కొన్ని ప్రయత్నాలు చేశారు. అయితే ఆ తర్వాతి కాలంలో అవేవీ కార్యరూపం దాల్చలేదు. 15 సంవత్సరాలు కావస్తున్నా ఈ నాటికీ పూర్తి చేయకుండా పాలకులు చెలగాటమాడడం ఈ ప్రాంత ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది.కేంద్రం1953 అక్టోబర్ 1న కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో జైంట్‌గా తుంగభద్ర బోర్డును ఏర్పాటు చేసింది. పేరుకు ఉమ్మడిగా వున్నప్పటికి మన రాష్ట్రానికి వున్న అధికారాలు చాలా పరిమితం. కర్ణాటక ప్రభుత్వంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చలు జరపాలి. ఈ దిశగా పాలకుల మీద ఒత్తిడి తెచ్చేందుకు రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంత ప్రజలు ఉద్యమించాలి.

# ఉక్కుపాదం...

హైదరాబాద్,ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కపాదం మోపుతున్నారు. ఎక్కడా గంజాయి అన్న పదం వినిపించకుండా దాడులు సాగిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో గంజాయి, డ్రగ్స్‌పై దాడులు పెరిగాయి. కూపీ లాగుతూ భారీ మొత్తంలో గంజాయి పట్టుకుంటున్నారు. డ్రగ్స్ విక్రేతలను కూడా పట్టుకుంటున్నారు. ఇదే క్రమంలో ఎపిలో కూడా గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నారు. దీంతో రవాణా చేయాలంటే భయడపేలా చేస్తున్నారు. అన్నింటిక ఇమించి తెలంగాణలో ఎసిబి అవినీతిపరుల భరతం పడుతోంది. లంచావతారులను టార్గెట్ చేస్తోంది. అన్ని శాఖలల్లో అవినీతిపరులపై ఏసీబీ దృష్టిసారింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 105 కేసులు నమోదు అయ్యాయి. వీటిలో రెడ్ హ్యాండెడ్ గా దొరికిన కేసులే అధికంగా ఉన్నాయి. కోట్ల రూపాయల ఆస్తులు సంపాదిస్తున్న అధికారులపై అధికారులు నిఘా పెట్టారు. సోదాలు చేసి కేసులు నమోదు చేయడంతో పాటు అవినీతి సొమ్మును సీజ్ చేస్తున్నారు. పది రోజుల వ్యవధిలో ఆరు కేసులను ఏసీబీ నమోదు చేసింది. రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్ శాఖలో ఎక్కువ అవినీతి జరిగినట్లు గుర్తించారు. శివబాలకృష్ణతో మొదలయిన దాడులు రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ వరకు కొనసాగుతూనే ఉన్నాయి. దీనికితోడు ఏసీబీ నుంచి అవినీతిపరులు తప్పించుకోలేరంటూ ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ హెచ్చరికలు జారీ చేశారు. రంగారెడ్డి అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి ఎనిమిది లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. అలాగే నిజామాబాద్ మున్సిపల్ సూపర్నెంట్ దాసరి నరేంద్రపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు అయ్యింది. నరేంద్ర ఇంట్లో రూ.2.93 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే సంగారెడ్డి సీసీఎస్ పనిచేస్తున్న సీఐ వెంకట కిషోర్‌పై కూడా ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు.నిషేధిత జాబితా నుంచి భూమిని తొలగించేందుకు లంచం తీసుకుంటుండగా రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి దొరికిపోయారు. లంచం డబ్బులు తీసుకోవాలంటూ జూనియర్ అధికారిని పురమాయించడం ద్వారా ఆ అధికారి అత్యంత చాకచక్యంగా వ్యవహరిస్తే.. ఏసీబీ అధికారులు అంతకుమించి చాకచక్యంగా వ్యవహరించి ఆయన్ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ మేరకు భూపాల్‌రెడ్డితో పాటు కలెక్టరేట్ ఈ-సెక్షన్ అధికారి మదన్ మోహన్‌రెడ్డి కూడా పట్టుబడ్డారు. హైదరాబాద్ నగర శివార్లలోని గుర్రంగూడకు చెందిన జక్కిడి ముత్యంరెడ్డికి చెందిన 14 గుంటల భూమి ధరణిలో నిషేధిత జాబితాలో ఉంది. దీన్ని ఆ జాబితా నుంచి తొలగించాలంటూ పలుమార్లు రెవెన్యూ అధికారులకు ముత్యంరెడ్డి వినతి పత్రం ఇచ్చాడు. పని అవ్వకపోవడంతో ముత్యంరెడ్డి ఈ-సెక్షన్ అధికారి మదన్ మోహన్‌రెడ్డిని కలవగా ఆయన పెద్ద మొత్తంలో లంచం డిమాండ్ చేశారు. చివరకు రూ. 8 లక్షలకు ఒప్పందం కుదిరింది. అయితే ఈ లంచం వ్యవహారం గురించి ముత్యంరెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. సోమవారం రాత్రి మదన్ మోహన్‌ను ముత్యంరెడ్డి కలిసి ఆ డబ్బు ఇచ్చారు. అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు.. మదన్ మోహన్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అయితే అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి చెబితేనే తాను డబ్బులు తీసుకున్నట్లు ఏసీబీ అధికారులకు మదన్‌మోహన్‌రెడ్డి చెప్పారు. మదన్‌మెహన్ వెంటనే భూపాల్‌రెడ్డికి తన ఫోన్ నుంచి కాల్ చేశారు. గుర్రంగూడ భూమికి సంబంధించిన విషయంలో డబ్బు చేతికి అందిందని చెప్పగానే ఆ డబ్బు తీసుకుని పెద్ద అంబర్‌పేట్ ఓఆర్ఆర్ వద్దకు రావాలని భూపాల్‌రెడ్డి సూచించారు. వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. మదన్‌మోహన్‌ను కారులో డబ్బుతో వెళ్లాలని ఆదేశించి.. ఆ వాహనాన్ని తమ కారులో అనుసరించారు. చెప్పిన చోటుకు వెళ్లి, అక్కడ రూ.8 లక్షలు అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డికి మదన్‌మోహన్ ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అక్కడి నుంచి భూపాల్‌రెడ్డి, మదన్‌మోహన్‌ను అర్ధరాత్రి కలెక్టరేట్‌కు తరలించారు. అలాగే మున్సిపల్ కార్పొరేషన్‌లో అవినీతి తిమింగాలన్ని ఏసీబీ అధికారులు పట్టుకున్న విషయం తెలిసిందే. ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న సమాచారంతో నిజామాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ దాసరి నరేందర్ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. దాసరి నరేందర్ ఇంటితో పాటు ఆయన కార్యాలయం, బంధువుల ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. ఉదయం 5 గంటలకు మొదలైన సోదాలు అర్ధరాత్రి దాటినా కొనసాగాయి. హైదరాబాద్ నుంచి వచ్చిన 25 మంది ఏసీబీ అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా దాదాపు రూ.3 కోట్ల నగదు (ను స్వాధీనం చేసుకున్నారు. ఇంకా ఆయన బ్యాంకు ఖాతాలో రూ.1.10 కోట్లు ఉన్నట్లు గుర్తించారు. వీటితో పాటు నరేందర్ ఇంట్లో ఉన్న 51తులాల బంగారం, 17 స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలను సీజ్ చేశారు. నరేందర్ ఆఫీసులో రూ.90వేలు దొరికాయి. అధికారులు సీజ్ చేసిన నగదు, బంగారం, ఆస్తి పత్రాల విలువరూ.6,07,81,000. ఒక సూపరింటెండెంట్ ఇంట్లో ఇంత పెద్ద మొత్తంలో నగదు దొరకడంతో అధికారులు ఆశ్చర్యపోయారు. నోట్లను లెక్క పెట్టడానికి రెండు కౌంటింగ్ మిషన్లను ఉపయోగించారు. నిజామాబాద్ జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో ఇంత భారీ స్థాయిలో నగదు పట్టుబడటం ఇదే మొదటిసారని అధికారులు తెలిపారు. అవినీతికి పాల్పడిన నరేందర్‌ను అరెస్టు చేశారు.

# సోలార్ ప్యానెల్స్ ఇకపై కనిపించకపోవచ్చు.. ఎందుకంటే!



హైదరాబాద్,పర్యావరణానికి హాని చేయకుండా కరెంటును ఉత్పత్తి చేసేవిగా పేరొందిన సోలార్ ప్యానెల్స్ భవిష్యత్తులో ఇకపై కనిపించకపోవచ్చు. జపాన్‌లో ఇప్పటికే వీటి వాడకాన్ని తగ్గించేశారు. సంప్రదాయ సోలార్ ప్యానెల్స్ స్థానంలో పెరోవ్‌స్కైట్ అనే కొత్త ప్యానెల్స్‌ను తీసుకొచ్చారు. తక్కువ ధరలో ఎక్కువ కరెంటు ఉత్పాదకతే లక్ష్యంగా వీటిని తీసుకొచ్చినట్టు పరిశోధకులు చెప్తున్నారు.

ఏమిటీ 'పెరోవ్‌స్కైట్ ప్యానెల్స్'?

సోలార్ ప్యానెల్స్ సాధారణంగా సిలికాన్ మెటీరియల్‌తో తయారు చేస్తారు. అయితే పెరోవ్‌స్కైట్ ప్యానెల్స్‌ను కాల్షియమ్ టైటానేట్ అనే మెటీరియల్‌తో తయారు చేస్తారు. ఇదీ సెమీకండక్టర్. వెలుతురిని గ్రహించి దాని తీవ్రతను రెట్టింపు చేయడమే కాదు ప్రత్యేక కెపాసిటర్లలో ఎక్కువకాలం స్టోర్ చేసుకొనే సదుపాయమూ దీంట్లో ఉన్నది. 30 ఏండ్లపాటు ఏకబిగిన కరెంటును ఉత్పత్తి చేసే ఈ పెరోవ్‌స్కైట్ ప్యానెల్స్ ధర.. సంప్రదాయ సోలార్ ప్యానెల్స్ కంటే ఎంతో తక్కువ.

'సోలార్ ప్యానెల్స్' కంటే ఎలా మెరుగు?

రెండు గదుల ఇంట్లో ఉండే ఫ్రిజ్, వాషింగ్ మెషీన్, నాలుగు ఫ్యాన్లు, ఐదు బల్బులకు విద్యుత్తును సరఫరా చేయాలంటే 2కిలోవాట్ సోలార్ ప్యానెల్ అవసరం. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని కలుపుకొన్నప్పటికీ దీని కొనుగోలుకు రూ. 60 వేలు ఖర్చు చేయాలి. సూర్యకాంతి ఉన్నప్పుడే ఇవి పనిచేస్తాయి. స్టోరేజీ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. వీటిని అమర్చడానికి ప్రత్యేకంగా ఇంటి పైకప్పు అవసరం. రాళ్లవాన, పిడుగులు పడినప్పుడు నాశనమయ్యే ప్రమాదం ఉన్నది.అయితే, పెరోవ్‌స్కైట్ ప్యానెల్స్‌లో ఈ సమస్యలు లేవు. వీటి ధర చాలా తక్కువ. ఎనర్జీ స్టోరేజీ ప్రాబ్లమ్స్ లేవు. ఇంటి పైకప్పు మీదనే అమర్చాల్సిన అవసరం లేదు. వెలుతురు పడే ఎక్కడైనా బిగించవచ్చు. కాల్షియమ్ టైటానేట్‌తో తయారైన ప్రత్యేక ఫిల్మ్ ఎంతో ధృడమైనది. రాళ్ల వానవంటివి ఈ ప్యానెల్స్‌ను నాశనం చేయలేవని పరిశోధకుల అభిప్రాయం. రష్యాలోని కొన్ని నగరాల్లోనూ ఈ తరహా ప్యానెల్స్ వినియోగం పెరిగినట్టు నిపుణులు చెప్తున్నారు.

### వయనాడ్ బాధితులకు ఆర్థిక సాయం మంజూరు

తిరువనంతపురం, వయనాడ్ కొండచరియలు విరిగిపడి మరణించిన వారిపై ఆధారపడిన వారికి మరియు తీవ్రంగా గాయపడిన వారికి ప్రమాదం జరిగిన వారికి అదనపు ఆర్థిక సహాయం మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొండచరియలు విరిగిపడి మరణించిన వారిపై ఆధారపడిన వారికి స్టేట్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫండ్ నుంచి రూ.4 లక్షలతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2 లక్షలు అందజేయనున్నారు. తీవ్రంగా గాయపడిన వారికి స్టేట్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫండ్ తో పాటు అదనంగా

# సంచలన నిర్ణయం...

బెంగళూరు: కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం సంచలనం నిర్ణయం తీసుకుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లకు సిద్దరామయ్య సర్కార్ షాకిచ్చింది. ఆ రెండు బ్యాంకులతో తో అన్ని లావాదేవీలను నిలిపివే స్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్ బిఐ, పిఎన్ బి బ్యాంకుల్లోని ఖాతాలను మూసివేయాలని, డిపాజిట్లను వెంటనే రికవరీ చేయాలని అన్ని ప్రభుత్వ శాఖలను ఆదేశించింది.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంకుల్లో నిర్వహించే ఖాతాలను రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌లు, కార్పొరేషన్లు, స్థానిక సంస్థలు, యూనివర్సిటీలు, ఇతర ప్రభుత్వ సంస్థలు రద్దు చేయాలని ఆ ఆర్డర్‌లో పేర్కొన్నారు. అలాగే ఇకపై ఈ బ్యాంకుల్లోని ప్రభుత్వ ఖాతాల్లో డిపాజిట్లు చేయవద్దని స్పష్టం చేశారు. సీఎం సిద్ధరామయ్య ఆమోదించిన ఈ ఉత్తర్వును ఆర్థిక కార్యదర్శి జారీ చేశారు. బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన ప్రభుత్వ నిధులు దుర్వినియోగమైనట్లు కర్ణాటక ప్రభుత్వం ఆరోపించింది.నిధుల దుర్వినియోగంపై ఎన్నోసార్లు హెచ్చరించినప్పటికి తీరుమారలేదని తెలిపింది. రెండు బ్యాంకుల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం, సమస్య అపరిష్కృతంగా ఉండడంతో ప్రభుత్వం ఈ మేరకు కఠిన నిర్ణయం తీసుకుంది. ఎస్ బిఐ, పిఎన్ బి ఖాతాల్లో అన్ని లావాదేవీలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కర్ణాటక ప్రభుత్వ నిర్ణయంపై రెండు బ్యాంకులు , కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుం టుందో వేచిచూడాలి.. మహర్షి వాల్మీకి కార్పొరేషన్ నిధుల గోల్‌మాల్‌లో బ్యాంకు అధికారుల హస్తముందని కర్ణాటక ప్రభుత్వం ఆరోపిస్తోంది.

# షర్మిల రాఖీ నారా లోకేష్ కేనా ?



అమరావతి,వైఎస్ షర్మిలలో ఇంతటి మార్పుని వైసీపీ అభిమానులు సైతం జీర్ణించుకోలేకపోతున్నారు. ఆమెకు అన్న జగన్ కి మధ్య ఆస్తి తగాదాలు ఉండవచ్చు. అంతే కాదు ఆమె 2012 నుంచి 2019 దాకా వైసీపీ కోసం పడిన కష్టానికి అన్న నుంచి తగిన ప్రతిఫలం దక్కకపోవచ్చు. కానీ ఆమె అంతకు వేయింతలు అన్నట్లుగా ఏకంగా తండ్రి పేరిట ఏర్పాటు అయిన వైసీపీనే కూల్చేందుకు జగన్ కి రాజకీయ జీవితమే లేకుండా చేసేందుకు సాగిస్తున్న రాజకీయాన్ని చూసి వైసీపీ అభిమానులు తీవ్రంగా కలత చెందుతున్నారని ప్రచారం సాగుతోంది. ఉమ్మడి ఏపీ నుంచి రెండు పార్టీలు రెండు కుటుంబాలు అన్నట్లుగా వైఎస్సార్ నారా ఫ్యామిలీల మధ్య రాజకీయ యుద్ధం సాగుతోంది. ఆ ఇంటి మీద కాకి ఈ ఇంటి మీద వాలదు అన్న మాదిరిగానే ఈ కథ సాగుతోంది. షర్మిల సైతం 2023 రెండో అర్ధ భాగం దాకా అలాగే ఉంటూ వచ్చారు. ఆమె వైసీపీలో ఉన్నపుడు నారా కుటుంబాన్ని ఎన్నెన్ని మాటలు అన్నారో కూడా అంతా చూశారు. ఇదే లోకేష్ ని పట్టుకుని 2019 ఎన్నికల వేళ అ ఆ లు రాని వారు అగ్రతాంబూలం తనకే కావాలని అన్నాడంట. అలా ఉంది లోకేష్ తీరు. ఆయనకు అయిదు శాఖలను చంద్రబాబు ఇచ్చారు అని విమర్శించారు. జాబు రావాలంటే బాబు రావాలని ఊదరగొట్టిన చంద్రబాబు తీరా అధికారంలోకి వచ్చాక తన కొడుక్కే అయిదు కీలక శాఖలతో మంత్రి పదవి ఇప్పించుకున్నారు అని సెటైర్లు పేల్చారు. చంద్రబాబుకు ఒక ముని శాపం ఉందని ఆయన నిజం చెబితే తల వేయి ముక్కలు అవుతుందని అందుకే ఎపుడూ అబద్ధమే చెబుతారు అని కూడా షర్మిల ఘాటైన విమర్శలు వైసీపీ మహిళా నేతగా చేశారు. సీన్ కట్ చేస్తే ఆమె తన కుమారుడి వివాహానికి ఆహ్వానించడానికి అని చంద్రబాబు ఇంటికి వెళ్లారు. ఆయనతో చాలా సేపు మాట్లాడారు. దాని కంటే ముందు తెలంగాణాలో పార్టీ పెడతామని ఒక ఎల్లో మీడియాకు ఇంటర్వ్యూ ఇస్తూ చెప్పారు ఇక గత ఏడాది డిసెంబర్ లో క్రిస్మస్ శుభాకాంక్షలు ఆమె లోకేష్ కి చెప్పారు. ఇలా నారా కుటుంబంతో ఆమె తన అనుబంధాన్ని పెంచుకోవడం చూసిన వైసీపీ నేతలు ఏ మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు అని అంటున్నారు. అయితే రాజకీయాలు వేరు వ్యక్తిగతం వేరు అని షర్మిల ఎంత చెప్పినా ఏపీలో అలాంటి పరిస్థితులు లేవు అనే అంటారు. ఉంటే జగన్ ని పదహారు నెలలు బెయిల్ సైతం రాకుండా ఎలా జైలు గోడల మధ్యన ఉంచుతారు అని కూడా వైసీపీ నేతలు ప్రశ్నిస్తుంటారు. వైఎస్సార్ మరణానంతరం ఆ కుటుంబం రాజకీయాల్లో లేకుండా చేయడానికి టీడీపీ కాంగ్రెస్ తో చేతులు కలిపి జగన్ మీద కేసులు పెట్టించిన సంగతి మరచారా అని కూడా అడుగుతూ ఉంటారు. ఇవన్నీ ఇలా ఉంటే తాజాగా స్వాతంత్ర దినోత్సవ వేళ ఎట్ హోం పార్టీకి షర్మిల కాంగ్రెస్ అధ్యక్షురాలి హోదాలో వెళ్లారు. అక్కడ మంత్రి హోదాలో నారా లోకేష్ ఉన్నారు. ఆయన షర్మిలను చూడగానే ఏమి తల్లీ బాగున్నావా అని ప్రశ్నించారు. దానికి బదులుగా షర్మిల బాగున్నా అన్నా అని బదులిచ్చారు. అంతే కాదు ఈ ఇద్దరూ చాలా సేపు మాట్లాడుకోవడం కూడా జరిగింది. దీంతో ఈ ఇద్దరూ మాట్లాడుకుంటున్న వీడియో బైట్ ని సోషల్ మీడియాలో టీడీపీ వారు పెట్టి అన్నా చెల్లెళ్ళు అంటే వీరే అన్నటుగా ప్రొజెక్ట్ చేశారు. ఇక జగన్ కి ఏమిటి దారి అని కూడా కామెంట్స్ చేస్తున్నారు. గత కొంతకాలంగా జగన్ కి రాఖీ కట్టడానికి షర్మిల రావడం లేదు. మరో మూడు రోజులలో రాఖీ పండుగ ఉన్న వేళ ఏమి అన్నా అని నారా లోకేష్ ని షర్మిల పలకరించిదని ఆమెకు అన్నగా లోకేష్ ఉన్నారు కాబట్టి ఆయనకే ఈసారి రాఖీ కడుతుందని కూడా నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి చూస్తుంటే షర్మిల టీడీపీ నేతలతో మరీ ముఖ్యంగా నారా కుటుంబంతో కలిసి మెలసి ఉండడాన్ని వైసీపీ నేతలు అయితే ఏ మాత్రం తట్టుకోలేకపోతున్నారు. అయితే ఆమె పార్టీ వేరు. కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆమె వేరే పార్టీ నేతలతో మాట్లాడితే వైసీపీ నేతలకు ఎందుకు బాధ అన్న ప్రశ్నలూ ఉన్నాయి. మొత్తానికి చూస్తే వైసీపీకి షర్మిల మార్క్ షాకులు ఇంకా చాలానే ఫ్యూచర్ లో తగులుతాయని అంటున్నారు.

# ప్రకృతి విపత్తులతో అతలాకుతలం



న్యూఢిల్లీ,దేశవ్యాప్తంగా భారీవర్షాలు,వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. వయనాడ్ సహా ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో రెండోదఫా వరదలు ఆ రాష్ట్రాలను కుంగదీస్తున్నాయి. ఎందరో వరదల్లో కొట్టుకుపోతున్నారు. సహాయక చర్యలు అందక అనేకులు ఇక్కట్లు పడుతున్నారు. వివిధ రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలకు వరద నష్టం విపరీతంగా ఉంటోంది. సాయం కోసం మళ్లీ కేంద్రం వైపు చూడాల్సిన ఆగత్యం ఏర్పడింది. దేశస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ అనేకులు నీటిలోనే గడపాల్సిన దుర్గతి పట్టింది. ఇలాంటి దుస్థితి పోయేలా దేశాన్ని విపత్తు నిర్వహణా రంగంలో పటిష్టం చేసుకోవాల్సి ఉంది. ఇటీవలి కాలంలో ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా వరదలు ముంచెత్తాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనం లో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. వయనాడ్ విషాదం అంతాఇంతా అని చెప్పలేం. వందకు పైగానే ఆచూకీ లేదు. ఎక్కడ కొట్టుకు ఓయారో జాడలేదు. కేంద్రం విదిలింపులపై రాష్ట్రాలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. విపత్తుల సమయంలో ఇలాంటి విమర్శలకు తావులేకుండా స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహాయాక చర్యల్లో నిమగ్న మయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. ఎంతగా నీరు వచ్చినా అంతా సముద్రం పాలయ్యింది. అన్నింటికి మించి వరదల్లో ప్రజలు మునిగినా పాలకులు వారిపట్ల కనీస దయను కూడా ప్రకటించడం లేదు. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలిం చడం, ప్రాణ నష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలం దిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక, శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. హిమాచల్ ప్రదేశ్, కేరళ రాష్ట్రాలు ఇంకా భారీ వర్షాలతో అల్లాడుతున్నాయి. మహారాష్ట్ర అల్లాడుతోంది. దీంతో సాయంకోసం ఇరు రాష్ట్రాలు ఎదురు చూస్తున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో భారీగా వరదలు వచ్చి పడ్డాయి. అనేక భవనాలు, రోడ్లు ధ్వంసం అయ్యాయి. కళ్లముందే భవనాలు, కొండచరియలు కూలిపడ్డాయి. చెట్లు కూకటి వేళ్లతో కూలాయి. మొత్తం జలమయ మయ్యాయి. కళ్లముందే అంతా వర్షార్పణం అవుతుంటే గ్రాఫిక్ సినిమాలు తలపించేలా పరిస్థితి ఉంది. లక్షల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణ మైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్థితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి.

# రాజ్యసభకు తెలంగాణేతర వ్యక్తిని ఎలా పంపిస్తారు

హైదరాబాద్:రాజ్యసభకు తెలంగాణెళితర వ్యక్తిని ఎంపిక చేయడంపై బిఆర్ఎస్ మండిపడింది. కె.కేశవరావు(కేకే) రాజీనామా చేసిన రాజ్యసభ స్థానానికి కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వి పేరు ప్రకటించడంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణెళితర వ్యక్తికి ఎంపీ సీటు కేటాయించడంపై కాంగ్రెస్ అధిష్ఠానంపై బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నిప్పులు చెరిగారు. తెలంగాణకు చెందిన నేతలు అధిష్ఠానానికి కనిపించడం లేదా అంటూ ధ్వజమెత్తున్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. అధిష్ఠానం పెద్దలు తెలంగాణ కాంగ్రెస్ నేతలను కీలుబొమ్మల్లా ఆడిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రాజ్యసభ సభ్యత్వానికి కేకే రాజీనామా చేస్తే ఆ పార్టీ తరఫున అభ్యర్థిగా నిలబెట్టేందుకు వీహెచ్ సహా బీసీ, ఎస్సీ, మైనార్టీ నాయకులు వారికి కనిపించలేదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ విషయంలో అభిషేక్ సింఘ్వి ఏ రోజూ సానుకూలంగా స్పందించలేదని, అలాంటి వారికి ఎలా సీటు కేటాయిస్తారని వద్దిరాజు ధ్వజమెత్తారు. ÷ూష్ట్రంలో అర్హులు లేనట్లు ఢిల్లీ నేతకు రాజ్యసభ సీటు ఇవ్వడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ప్రారంభించడం సంతోషమని, అయితే మంత్రులు చెప్పినట్లుగా ఏడెనిమిది నెలల్లో దాన్ని పూర్తి చేయడం సాధ్యం కాదన్నారు. ప్రాజెక్టులకు కాంగ్రెస్ నేతలు స్విచ్ ఆన్ చేయడం హర్షించదగ్గ విషయమని, అయితే అదే పనిగా గత పాలకులను అవమానపరచడం సరికాదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ తేవడం వల్లే రేవంత్ రెడ్డి సీఎం, కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి అయ్యారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సీఎంగా ఉన్నప్పుడు ఇతర రాష్ట్రాల వారికి రాజ్యసభ సీటు కేటాయించాలంటూ కేసీఆర్‌పై పెద్దస్థాయిలో ఒత్తిళ్లు వచ్చాయని, అయినా ఆయన లెక్క చేయకుండా రాష్ట్ర నేతలకే ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ వ్యతిరేకులకు కాంగ్రెస్ పదవులు ఇవ్వడం చాలా బాధ కలిగిస్తోందని మాజీ మంత్రి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ పదవులు అన్నీ తెలంగాణెళితరులకే ఇచ్చారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న బీసీ నేతలకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నేతలు లేదా తెలంగాణకు అనుకూలంగా ఉన్న వారికే సీట్లు కేటాయించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హితవుపలికారు.



# సాగర్ ఆయకట్టుకి గోదావరి జలాలు తరలింపు లక్ష్యం



ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టుకి గోదావరి జలాలు తరలించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లాలోని 6.74లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తుమ్మల తెలిపారు. వ్యవసాయానికి గోదావరి జలాలు అందించేందుకు భద్రాద్రి రాముడి సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటిచ్చారని మంత్రి చెప్పారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా వైరాలో ఏర్పాటు చేసిన మూడో విడత రైతు రుణమాఫీ భారీ బహిరంగ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రాజీవ్ కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకి గోదావరి జలాలు అందించడం కోసం సీతారామ ప్రాజెక్టు మూడు పంపు హౌస్‌లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కేవలం మూడు, నాలుగు నెలల్లోనే రూ.600 కోట్లతో సీతారామ ప్రాజెక్టు స్ట్రక్చర్స్ ఏర్పాటు చేసి నీళ్లు విడుదల చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గంలో రాజీవ్ కెనాల కోసం భూములు ఇచ్చిన రైతన్నలకు చేతులెత్తి నమస్కరించారు. భూములు ఇచ్చిన ప్రతి అన్నదాతకూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దేవుడు దయవల్ల కృష్ణా, గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు వచ్చాయంటూ మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు కింద పంటలకు సాగునీరు అందించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు మంత్రి తుమ్మల చెప్పారు. సీతారామ ప్రాజెక్టు మిగులు పనులకు రూ.10వేల కోట్లు ఖర్చయినా ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లల్లో పూర్తి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి జలాలు తరలించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, జిల్లా రైతుల కోరికని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

# మరో రెండేళ్లలో సీతారామ పూర్తి



భద్రాద్రి కొత్తగూడెం, సీతారామ ప్రాజెక్టును ఆగస్టు 15, 2026నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి పరీవాహక ప్రాంతం నుంచి కృష్ణా పరీవాహక ప్రాంతానికి నీళ్లు తరలించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వారు ఉద్ఘాటించారు. ప్రాజెక్టు మూడు పంప్ హౌస్‌లు ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రులు మీడియాతో మాట్లాడారు. గురువారం సీతారామ ప్రాజెక్టు మూడు పంప్ హౌస్‌లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్క ప్రారంభించారు. మొదటి పంప్‌హౌస్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించగా, ములకలపల్లి మండలం కమలాపురం వద్ద మూడో పంప్ హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. అలాగే పూసుగూడెంలో సీతారామ ప్రాజెక్టు రెండో పంప్ హౌస్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సహా కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. 'గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టు డీపీఆర్ చూస్తే 39శాతం పనులు మాత్రమే చేసినట్లు తెలుస్తోంది. కమిషన్లకు కక్కుర్తి పడి ప్రాజెక్టుకు మోటార్లు పెట్టారు. గత ప్రభుత్వం కుక్క గోతులు తవ్వింది తప్ప డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ తవ్వలేదు. 80వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో రిజర్వాయర్ నిర్మించడం తెలియలేదు. స్వయంగా రోళ్లపాడు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మాజీ సీఎం కేసీఆర్ దాన్ని కనీసం పట్టించుకోలేదు' అని అన్నారు. సీతారామ ప్రాజెక్టుకు 67 టీఎంసీల హైడ్రాలజీ క్లియరెన్స్ తెచ్చిన ఘటన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సీడబ్ల్యూసీ అప్రూవల్ మరో పది రోజుల్లో రానున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రాజెక్టు మూడు పంప్ హౌస్‌లు ప్రారంభించామని, ఆగస్టు 15, 2026నాటికి సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రూ.1.81లక్షల కోట్లు ఖర్చు పెట్టి కూడా సాగునీళ్ల ఇవ్వడంలో విఫలం అయ్యిందని ఆయన మండిపడ్డారు. నాగార్జున సాగర్ నీళ్లు రాని సమయంలో రాజీవ్ కెనాల్ ద్వారా గోదావరి నీళ్లతో ఆయకట్టు స్థిరీకరణ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## నష్టపోయిన రాష్ట్రాన్ని పునరుద్ధరిద్దాం

అమరావతి,వైసీపీ పాలనలో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బాగుచేసు కోవడానికి అందరం కలిసికట్టుగా కృషిచేయాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు. అమరావతిలో స్వాతం త్య దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భం గా రాష్ట్ర ప్రజలు అందరికీ శుభాకాంక్షలు చెప్పారు. గురువారం నాడు అమరావ తిలో పర్యటించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడు తూ... ప్రజా సంక్షేమానికి చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఇప్పు డు మనం ఆనందంగా స్వాతంత్యం÷-ర జరుపుకుంటు న్నామంటే పూర్వం ఎందరో పెద్దల ప్రాణ త్యాగ ఫలితమేనని అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరం బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అసెంబ్లీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరగడానికి వారి పాత్ర ఎంతో ఉందని చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

# కెసిఆర్ ఏనాడూ ప్రజల్లోకి రాలేదు



హైదరాబాద్, ప్రజలు మెచ్చే విధంగా కాంగ్రెస్ పాలన ఉందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిననాటి నుంచి 8 నెలల్లో పార్టీ పూర్తి నాయకత్వం ప్రజల్లోనే ఉందన్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ ప్రజల వద్దకు వెళ్లలేదని ఆక్షేపించారు. హైదరాబాద్‌లో ఆయన గురువారం మాట్లాడుతూ.. '8 నెలలుగా కాంగ్రెస్ నాయకత్వం ప్రజల్లోనే ఉంది. గత పదేళ్లుగా ప్రజల మధ్య కేసీఆర్ ఏనాడూ రాలేదు. అందుకే ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించారు. ప్రజలు నచ్చి, మెచ్చే పాలనను మా ప్రభుత్వం అందిస్తోంది. వారు ఇచ్చిన సమయాన్ని వృథా చేయట్లేదు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవకతవకలు, లోపాలు అన్ని ఇన్నీ కావు. వాటన్నింటినీ సవరిస్తాం. తప్పు చేసిన వారికి శిక్ష పడేలా చేస్తాం. ఆ తప్పిదాలు మరోసారి జరగకుండా చూస్తాం. ఆగస్టు 15తో 2 లక్షల రుణమాఫీ పూర్తయింది. రుణమాఫీ కానివారెవరైనా మిగిలితే అందరికీ మాఫీ చేస్తాం. ఇంత స్పష్టంగా మా పాలన కొనసాగుతుంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. అధికారం పోయే సరికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌కు పిచ్చి లేస్తోంది. వారికి నిద్ర కూడా పట్టడం లేదు. 8 నెలలకే ఉపఎన్నికలు వస్తాయని ఎందుకు ప్రచారం చేస్తున్నారు. ఉప ఎన్నికల పిచ్చిఏంటి? కేటీఆర్‌కు ఎన్నికలు అంటే అంత ఇష్టమా. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సున్నా సీట్లు ఇచ్చిన విషయం మర్చిపోయారా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ సొంత గడ్డా మెదక్‌లోనే బీఆర్ఎస్ ఓడిపోయింది. ట్రబుల్ షూటర్ అని బీఆర్ఎస్ నేతలు పిలుచుకునే హరీశ్‌రావుకు ఏమైంది. మెదక్‌లో బీఆర్ఎస్‌కు మూడో స్థానం వచ్చిందన్న విషయాన్ని కేటీఆర్ మర్చిపోయారా. అధికారంలో ఉన్న పార్టీలోకి ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, నేతలు చేరడం సాధారణమే. తమ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎవరైనా అనుకుంటారు. చేరికల సంప్రదాయం మొదలుపెట్టిందే కేసీఆర్. పదేళ్ళలో కేసీఆర్ ఏనాడూ ప్రజా పాలన అందించలేదు. ఆయన అధికారంలో ఉంటే ప్రజా భవన్, ఫాంహౌస్, ప్రతిపక్షంలో ఉంటే ఉప ఎన్నికలు. ఇదే బీఆర్ఎస్ వైఖరి. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉంటే ప్రజా సమస్యలపై పోరాడుతుంది. అధికారంలో ఉంటే ప్రజా పరిపాలన అందిస్తుంది. బీఆర్ఎస్ నేతలు ఉప ఎన్నికల జపాన్ని వీడాలి. ప్రజా సమస్యలపై సూచనలిస్తే స్వాగతిస్తాం. గోబల్స్ ప్రచారాన్ని ఆపండి. రూ. 2 లక్షల రుణమాఫీ బీఆర్ఎస్ నేతల కళ్ళ ముందే చేశాం. కనపడడం లేదా. కళ్ళకు గంతలు కట్టుకున్నారా, లేక రైతుల సంతోషాన్ని ఓర్వలేకపోతున్నారా? అని విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ గల్లీ పార్టీ.. మాది ఢిల్లీ పార్టీ. తెలంగాణ ప్రజలు సోనియా, రాహుల్‌గాంధీలకు ఓటేశారు. కేటీఆర్ ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. గల్లీ పార్టీ లీడర్ గల్లీలో ఉన్నారు. మా ఢిల్లీ పార్టీ లీడర్ ఢిల్లీలో ఉన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రతీ పనిని మా అగ్రనేతకు చెబుతాం' అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## జాతీయ జెండా ఎగరేసిన మంత్రి సంధ్యారాణి

పార్వతీపురం,జిల్లా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా జరిగాయి. గిరిజన శాఖ మంత్రి సంధ్యా రాణి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని, తమ సహకారాలు అందించాలని మంత్రి

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com